


www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNUSDAY 19TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 229 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 19 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 229 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## చిన్న పిల్లల మిస్సింగ్ కేసులు...

**దత్తత నిబంధనలు సరళీకరించాలని సుప్రీం సూచన**

న్యూఢిల్లీ,నవంబరు18 ఇటీవల పలు రాష్ట్రాల్లో చిన్నారుల మిస్సింగ్ పై మీడియాలో వార్తలు సుప్రీంకోర్టు దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో చిన్నారుల మిస్సింగ్‌పై న్యాయ స్థానం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రతి ఎనిమిది నిమిషాల కొక చిన్నారి మిస్ అవుతున్నారనే వార్తలు వస్తున్నాయని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న తెలిపారు. ఈ క్రమంలో దత్తత నిబంధనలు సరళీకృతం చేయాలని సూచించారు. పిల్లల దత్తత నిబంధనలు

➢ 2వ పేజిలో..

# కేంద్రం నిర్దేశించిన లక్ష్యంలో
# మేమూ భాగస్వామ్యం

- 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో 10శాతం ఉంటాం
- ఫ్యూచర్ సిటీ, ట్రిపుల్ ఆర్, మూసీ రివర్ ఫ్రంట్‌తో మార్పు
- వేగంగా అనుమతులు లభిస్తేనే పురోగతి సాధ్యం
- పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో రేవంత్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్18(అక్షరం న్యూస్)

హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు కొత్త నగరాన్ని నిర్మించాలని భావిస్తున్నట్లు సిఎం రేవంత రెడ్డి వెల్లడించారు. ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించాం. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందన్నారు. అయితే తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్రం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రాజెక్టులకు

➢ మిగతా 2వ పేజిలో..






# వాట్సాప్‌లో
# మీ సేవ పోర్టల్

**నేరుగా పొందేలా అవకాశం**

**ప్రారంభించిన తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్,నవంబర్18 రాష్ట్రంలో మీ సేవ సేవలు అందుబాటులోకి వచ్చాక కుల, ఆదాయ వంటి ఇతరత్రా సర్టిఫికెట్స్ పొందడం ఈజీ అయిపోయింది. అయితే ఈ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు

➢ మిగతా 2వ పేజిలో..

## క్రమంగా తగ్గుతున్న బంగారం ధరలు

**రూ.1.25 లక్షల వద్ద కొనసాగుతున్న తులం రేటు**

➢ మిగతా 2వ పేజిలో..

హైదరాబాద్,నవంబర్18 (అక్షరం న్యూస్) దేశీయంగా పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలుతగ్గుముఖం పట్టాయి. మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ. 1.25 లక్షలు పలుకుతోంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం రూ. 1.14 లక్షల వద్ద

## మావోయిస్టులకు మరో ఎదరుదెబ్బ

- ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత హిడ్మా హతం
- ఎదురుకాల్పుల్లో మొత్తం ఆరుగురు మావోల హతం

మారేడుమిల్లి,నవంబర్18 మావోయిస్ట్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేకమంది లొంగిపోగా, పలువురు అగ్రేతలు పోలీస్ తూటాలకు బలయ్యారు. తాజాగా మరో అగ్రనేత హిడ్మా



➢ మిగతా 2వ పేజిలో..



## తెలంగాణ మహిళలకు కోటి చీరలు పంపిణీ

- నేటి నుంచి రెండు విడతలుగా కార్యక్రమం
- నెక్లెస్ రోడ్డు ఇందిరా విగ్రహం వద్ద సిఎం ప్రారంభం
- అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్

హైదరాబాద్,నవంబర్18 తెలంగాణలోని మహిళలకు కోటి చీరలు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అయ్యింది. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించనున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం కోటి మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తోందని చెప్పారు. సమాజంలో మహిళల గౌరవం, ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా ప్రభుత్వం తీసుకున్న ప్రగతిశీల పథకం ఇదని వెల్లడించారు. బుధవారం నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లో మొదటి విడతగా, మార్చి 1 నుంచి 8 వరకు రెండో విడతగా పట్టణాల్లో చీరల పంపిణీ జరగనుంది. మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కానుక ఇది అని మంత్రి పేర్కొన్నారు. మాజీ ప్రధానమంత్రి

➢ మిగతా 2వ పేజిలో..



## తుమ్మల లాంటి నేతలను
# వదులుకోవడం తప్పే

- అందుకే బిఆర్ఎస్ మూడోసారి మట్టి కరిచింది
- తెలంగాణలో ప్రతిపక్షం అన్నింటా ఫెయిల్
- ఇప్పడూ బాధ్యతను జాగృతి పోషిస్తుంది
- ఖమ్మంలో మీడియాతో కవిత సంచలన వ్యాఖ్యలు

ఖమ్మం,నవంబర్18(అక్షరం న్యూస్)

రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షం బాధ్యతగా వ్యవహరించటంలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన బలమైన నేత తుమ్మల నాగేశ్వరావును బీఆర్ఎస్ వదులుకోవడంతోనే మూడోసారి అధికారంలోకి రాకుండా పోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. తుమ్మల బయటకు వెళ్లడంతోనే రాష్ట్రంలో గులాబీ పార్టీ పరిస్థితి తలకిందులైందన్నారు. తుమ్మల లాంటి నేతను బీఆర్ఎస్ వదులుకోవడం నూటికి నూరు శాతం పెద్ద తప్పే అని అన్నారు. తెలంగాణలో ప్రతిపక్షం ఫెయిల్ అయ్యిందని.. తన బాధ్యతను నిర్వర్తించలేకపోతోందని వ్యాఖ్యలు చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను భవిష్యత్తులో తాము పోషించబోతున్నామన్నారు. కొత్త రాజకీయ పార్టీ గురించి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. తనను ఏ విధంగా పార్టీ నుంచి బయటకు పంపారనే విషయాన్ని తెలియజేశారు. రాజకీయ పార్టీ గురించి ఇప్పుడప్పుడే ఆలోచన చేయటం లేదని కవిత అన్నారు. బీఆర్ఎస్‌లో నుంచి తనను సస్పెండ్ చేశారని.. ఆ పార్టీతో తనకెటువంటి సంబంధాలు లేవని స్పష్టం చేశారు. కుట్రతో బీఆర్ఎస్ నుంచి తనను బయటికి పంపించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంతమంది కుట్ర చేసి తనను.. తన కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీకి దూరం చేశారన్నారు. తన జీవితంలో చిన్న పొరపాటు కూడా చేయలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు తనకు ఎక్కడా ఎటువంటి అవకాశం ఇవ్వలేదని.. కనీసం ఒక టీచర్ పోస్ట్ కూడా ట్రాన్స్ఫర్ చేయించుకోలేకపోయానని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌లో జాగృతి కార్యకర్తలకు అన్యాయం చేశారని... కనీస గుర్తింపు ఇవ్వలేదని కవిత సంచలన కామెంట్స్ చేశారు. కవిత ఇంకా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిన జిల్లా ఖమ్మం జిల్లా అని జాగృతి అధ్యక్షురాలు అన్నారు. జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఖమ్మం జిల్లా పూర్తిగా మారిపోయిందని గుర్తుచేశారు. వెంగళరావు హయాంలో జిల్లా విశేషంగా అభివృద్ధి చెందిందన్నారు. ఆ తరువాత పెద్దలు తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. ఖమ్మం అభివృద్ధి కోసం ఎవరి ప్రయత్నం వారు చేసినప్పటికీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేదని అన్నారు. ఇంకా ఖమ్మం అభివృద్ధి చెందాల్సి ఉందని.. సీతారామ ప్రాజెక్టును కూడా వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ రావాలన్నదే తన ఆశయమని.. అవకాశం, అధికారం, ఆత్మగౌరవం

➢ మిగతా 2వ పేజిలో..

# వాట్సాప్‌లో మీ సేవ పోర్టల్

➢ మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పదే పదే మీ-సేవ కేంద్రాలకు వెళ్లే శ్రమ తగ్గించడానికి, మీ-సేవకు సంబంధించిన అన్ని సేవలను ఇకపై వాట్సాప్ ద్వారానే అందించనుంది. తెలంగాణలో ఇకపై వాట్సాప్‌లోనే మీ-సేవ సర్టిఫికెట్లు అందనున్నాయి. వాట్సాప్ మీసేవ సర్వీసులను(మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్) బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణలో మంత్రి శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన 580కి పైగా మీ సేవా సర్వీసులను వాట్సాప్ ద్వారా పొందే విధంగా ఏర్పాట్లు చేశారు. మెటా, మీ సేవ సంయుక్త భాగస్వామ్యంతో ఈ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. మీ సేవ సెంటర్స్ చుట్టూ తిరిగే పని లేకుండా సేవలను సులభతరం చేసింది తెలంగాణ ప్రభుత్వం.. వినియోగదారులు వాట్సాప్ లోనే సర్టిఫికెట్స్ పొందే అవకాశం కల్పించింది. మీ-సేవ సెంటర్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత దానికి సంబంధించిన తాజా అప్‌డేట్స్ అన్నీ వాట్సాప్‌లోనే చెక్ చేసుకోవచ్చు. అంతేకాకుండా దరఖాస్తు చేసిన సర్టిఫికెట్ ఆమోదం పొందితే ఆ సర్టిఫికెట్‌ను సైతం వాట్సాప్ ద్వారానే డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించారు. 8096958096 వాట్సాప్ నెంబర్ ద్వారా మీ సేవ సర్వీసెస్ ఉపయోగించుకోవచ్చు. ఇన్కమ్ సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, రెసిడెన్సీ సర్టిఫికెట్, కమ్యూనిటీ / డేట్ ఆఫ్ బర్త్, పోలీస్ చలాన్, రెన్యువల్ ఆఫ్ రేషన్ షాప్స్, టెంపుల్ సర్వీసెస్, బిల్డింగ్ పర్మిషన్, వెహికిల్ లైఫ్ ట్యాక్స్, లైసెన్స్, ప్రాపర్టీ ట్యాక్స్ సేవలు ఇక వాట్సాప్ లోనే పొందొచ్చు. త్వరలోనే మరిన్ని వాట్సాప్ సర్వీసులను ప్రారంభించనున్నది ప్రభుత్వం.. వాట్సాప్ లో 580 ప్రభుత్వ సర్వీసెస్ ను అందించడానికి ప్రభుత్వ ప్రణాళికలు చేస్తోంది.

# టి సాట్ ద్వారా పోటీ పరీక్షలకు అవసరమైన కంటెంట్

**టి-సాట్ నెట్వర్క్ కంటెంట్ అన్ని స్థాయిల్లో ఉపయోగం**

**పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్,నవంబర్18 పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు నాణ్యమైన కంటెంట్ అందిస్తున్న టి- సాట్ ను రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభినందించారు. ఉపాధ్యాయ ఉద్యోగ పరీక్ష డీఎస్సీకి టెట్ అర్హత తప్పనిసరి కావడంతో అభ్యర్థులందరూ టి-సాట్ డిజిటల్ కంటెంట్ ద్వార సంసిద్ధులు కావాలని సూచించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఉపాధ్యాయ అర్హత పరీక్షలను ప్రతీ ఏటా రెండు సీజన్లలో నిర్వహిస్తుండగా నిత్యం అందుబాటులో ఉండే టి-సాట్ నెట్వర్క్ కంటెంట్ అన్ని స్థాయిల్లో అభ్యర్థులకు ఉపయోగ పడుతుందని మంత్రి గుర్తుచేశారు. టి-సాట్ టీజీ టెట్-2026 డిజిటల్ కోచింగ్ పోస్టర్ ను సచివాలయంలో మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంలో మూడు టెట్ పరీక్షలు నిర్వహించిన ప్రభుత్వం, 2026 జనవరి నెలలో నిర్వహించే టెట్-2026 పరీక్ష కోసం టి-సాట్ నెట్వర్క్ స్పెషల్ డిజిటల్ కంటెంట్ అందిస్తోందని టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి విద్యాశాఖకు మెరుగైన వసతుల్ని కల్పిస్తున్నారని, 11వేలకు పైగా ఉపాధ్యాయ నియామకాలు రికార్డు కాలంలో పూర్తి చేసారన్నారు. కేంద్ర గైడ్ లైన్స్ ప్రకారం టెట్ అర్హత ప్రతీ ఒక్క ఉపాధ్యాయుడికీ తప్పనిసరి అయిన నేపథ్యంలో టెట్ కు హాజరయ్యే అభ్యర్థులతో పాటు ఉపాధ్యాయుల కోసం సైతం ప్రత్యేక కంటెంట్ అందిస్తున్నామని సీఈవో బోధనపల్లి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన పరీక్షల తేదీలను అనుసరించి టెట్ పరీక్షలకు నవంబర్ 18,19వ తేదీలు మంగళ, బుధవారాల్లో లైవ్ ఓరియంటేషన్ తో పాటు మరో 44 రోజులు 200 ఎపిసోడ్స్ ప్రసారం చేయనున్నట్లు సీఈవో తెలిపారు. టి-సాట్ నిపుణ ఛానల్ లో సాయంత్రం 5గంటల నుండి ఏడు గంటల వరకు, విద్య ఛానల్లో ఉదయం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు ప్రతి రోజు నాలుగు గంటల పాటు ప్రత్యేక ప్రసారాలుంటాయని సీఈవో ప్రకటించారు. టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ కు అవసరమైన సబ్జెక్టులు చైల్డ్ డెవలప్మెంట్, సైకాలజీ, ఫిజికల్, బయాలాజికల్ సైన్స్, మాథ్స్, సోషల్ స్టడీస్ తో పాటు ఇంగ్లీష్, తెలుగు ఇతర సబ్జెక్టులకు సంబంధించిన డిజిటల్ లెసన్స్ ప్రసారమౌతాయన్నారు. టెట్ పేపర్-1, 2 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు టి-సాట్ అందించే ప్రసారాలను సద్వినియోగం చేసుకోవాలని సీఈవో వేణుగోపాల్ రెడ్డి కోరారు. టెట్ అర్హత పరీక్ష కోసం టి-సాట్ నెట్వర్క్ ప్రసారం చేసే ప్రత్యేక కంటెంట్ టి-సాట్ శాటిలైట్ ఛానళ్లతో పాటు, టి-సాట్ యాప్, యూట్యూబ్ లో అందుబాటులో ఉంటాయన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టి-సాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాధిక్ పాల్గొన్నారు.

# తుమ్మల లాంటి నేతలను వదులుకోవడం తప్పే

➢ మొదటి పేజీ తరువాయి

కోసమే తన పోరాటమని కవిత స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి విప్లవాత్మక మైన మార్పులు రావాలని.. అన్ని వర్గాలకు అధికారం అందాలని ఆకాంక్షించారు. బీసీలకు భిక్షం వేయొద్దని.. బిక్షం వేస్తే తీసుకోవడానికి వాళ్ళు బిచ్చగాళ్ళు కాదన్నారు. బీసీల పేరుతో కాంగ్రెస్ ఢిల్లీలో దొంగ దీక్షలు చేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి బీసీల ద్రోహిగా మిగిలిపోతారని.. నూటికి నూరు శాతం బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేయాలని డిమాండ్ చేశారు. జమలాపురం టెంపుల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జమలాపురం ఆలయంపై దృష్టిపెట్టాలని డిమాండ్ చేశారు. పాతర్లపాడులో సామినేని రామారావు దారుణ హత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. రామారావు హత్యపై డీజీపీని కలువనున్నట్లు కవిత తెలిపారు. హత్యా రాజకీయాలు సరికాదన్నారు. రేపు (బుధవారం) హైదరాబాద్‌లో సింగరేణి కార్మికుల సమస్యలపై సింగరేణి భవన్‌ను ముట్టడించబోతున్నామని ప్రకటించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి, కొత్తగూడెం, మహబూబాద్ జిల్లాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ఆయకట్టు స్థిరీకరించి రైతాంగానికి సాగు నీరు అందించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల భూమి వచ్చే వరకు వారి తరఫున పోరాడుతామని స్పష్టం చేవారు. తెలంగాణలో పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని.. సీసీఐతో మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# కేంద్రం నిర్దేశించిన లక్ష్యంలో మేమూ భాగస్వామ్యం

➢ మొదటి పేజీ తరువాయి

వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని.. తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకంగా మారుతుందని చెప్పారు. హోటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో రాష్ట్ర వాటా 10 శాతం ఉండాలని భావిస్తున్నట్లు ఈ సందర్భంగా సిఎం వెల్లడించారు. జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన దిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయి. కేంద్రం సహకరించకుంటే రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్‌ఆర్‌ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాల్సి ఉందన్నారు దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధాని మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించుకున్నట్లే మేం తెలంగాణ మోడల్ తీసుకొచ్చాం. ఆయన సబర్మతి నది ప్రక్షాళన చేపట్టినట్లే మేం మూసీ పునరుజ్జీవం చేస్తున్నాం. గుజరాత్‌కు మోదీ ఇచ్చిన సహకారాన్నే మేం తెలంగాణకు కోరుతున్నాం అని వివరించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. తరవాత అభివృద్ధి గురించే మాట్లాడుతామని అన్నారు. అభివృద్ధిలో దూసుకు వెళ్లాలన్నదే తమ అభిమతమని అన్నారు. మా పోటీ ఇతర రాష్ట్రాలతో కాదని, టోక్యో, సింగపూర్ లాంటి వాటితోనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఏపీ మంత్రి పొంగూరు నారాయణ, గుజరాత్ మంత్రి కనుభాయ్ మోహన్‌లాల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మహిళలకు కోటి చీరలు పంపిణీ

➢ మొదటి పేజీ తరువాయి

స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రంలో కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఇందిరమ్మ చీరలకు సంబంధించి మంత్రి సీతక్కతో పాటు ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారుల సమావేశంలో సీఎం సమీక్షించారు. అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరను అందించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ కోసం చీరలను పూర్తిగా సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు చేస్తున్నారు. ఉత్పత్తి ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ఉత్పత్తికి అనుగుణంగా చీరల పంపిణీని రెండు దశల్లో చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. తొలిదశలో ఇందిరా గాంధీ జయంతి నుంచి డిసెంబరు 9 తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం వరకు గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ పక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. రెండవ దశలో పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు చీరల పంపిణీ పూర్తి చేయాలన్నారు. చీరల నాణ్యత విషయంలో రాజీపడొద్దని, మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలని చెప్పారు. సాంకేతికను వినియోగించుకుని ఇందిరమ్మ చీరల పంపిణీ పారదర్శకంగా జరిగేలా చూడాలని, పంపిణీ పక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన అనంతరం ముఖ్యమంత్రి చీరల పంపిణీని లాంఛనంగా ప్రారంభిస్తారు. అనంతరం సెక్రటేరియట్ నుంచి గ్రామీణ ప్రాంత మహిళలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి మాట్లాడుతారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందుబాటులో ఉన్న కలెక్టరేట్ల నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనాలని చెప్పారు.

## చిన్న పిల్లల మిస్సింగ్ కేసులు

➢ మొదటి పేజీ తరువాయి

కఠినతరంగా ఉండటం వల్ల అక్రమ పద్ధతుల్లో దత్తత తీసుకుంటున్నారని వ్యాఖ్యానించారు నాగరత్న. చిన్నారుల మిస్సింగ్ అంశంపై జిల్లాకు ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేయాలని గత విచారణలో సూచించింది సుప్రీంకోర్టు. తెలంగాణలో అక్రమ దత్తత వ్యవహారంలో పలు కేసులు బయటకు వచ్చాయని న్యాయవాది గుర్తుచేశారు. ఈ విషయంపై అన్ని రాష్ట్రాలతో సమావేశాలు నిర్వహించేందుకు కొంత సమయం ఇవ్వాలని కోరారు అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి.

# మావోయిస్టులకు మరో ఎదరుదెబ్బ

➢ మొదటి పేజీ తరువాయి

సైతం నేలకొరిగాడు. వచ్చే మార్చి లోగా నక్సల్స్‌ను అంతం చేస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటనకుఅనుగుణంగా ఆపరేషన్ కగార్‌తో బలగాలు దూసుకు పోతున్నాయి. తాజాగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు-మావోయిస్టుల మధ్య ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా, ఆయన భార్య రాజే, అనుచరులు మల్లా, దేవే, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్ ఉన్నారు. హిడ్మాపై కోటి, ఆయన భార్యపై 50 లక్షల రివార్డు ఉన్నాయి. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఆ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పూర్వాటి గ్రామంలో జన్మించిన మద్వి హిడ్మా.. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా ఎదిగారు. చిన్నవయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యారు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరుపొందారు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ పనిచేశారు. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలోనూ ఎదురుకాల్పులు జరిగాయి. మంగళవారం ఉదయం ఎర్రబోరు ప్రాంతంలో మావోయిస్టులు-భద్రతా బలగాల మధ్య జరిగిన కాల్పుల్లో ఓ మావోయిస్టు మృతిచెందాడు. ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. ఈ క్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత మద్వి హిడ్మా మృతి చెందారు. హిడ్మాతో పాటు ఆయన భార్య, అనుచరులతో కలిపి మొత్తం ఆరుగురు ఈ ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయారు. హిడ్మా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పర్వతి గ్రామానికి చెందిన స్థానిక మూరియా తెగకు చెందిన వ్యక్తి . 1981వ సంవత్సరంలో జన్మించిన హిడ్మా 10వ తరగతి వరకు మాత్రమే చదువుకున్నాడు. 2000 ప్రారంభంలో మావోయిస్ట్ ఉద్యమంలో చేరి, క్రమంగా అగ్రస్థానానికి ఎదిగాడు. ప్రస్తుతం సీపీఐ (మావోయిస్ట్), పీఎల్‌జీఏ బెటాలియన్ 1 కమాండర్‌గా దండకారణ్య ప్రాంతంలో (ఛత్తీస్‌గఢ్, బీజాపూర్, దంతేవాడ ప్రాంతాలు) పనిచేస్తున్నాడు. 2010లో జరిగిన దంతేవాడ దాడి (76 సీర్పీఎఫ్ సిబ్బంది హతం), 2013 జీరామ్ ఘాటి నరమేధం వంటి పలు పెద్ద దాడుల్లో ప్రధాన సూత్రధారి హిడ్మా అని ఆరోపణలు ఉన్నాయి. ఏడాది హిడ్మా సీపీఐ (మావోయిస్ట్) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సెక్రటరీగా పదోన్నతి పొందినట్లు పోలీసుల వద్ద సమాచారం ఉంది. హిడ్మాను పట్టుకోవడం కోసం పోలీసులు ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. అతడి ఆచూకీ తెలిపిన వారికి బహుమతులు కూడా ప్రకటించారు. అడవుల భౌగోళిక పరిజ్ఞానం, గెరిల్లా యుద్ధ వ్యూహాలు, స్థానిక నెట్‌వర్క్‌లను ఉపయోగించడంలో హిడ్మా సిద్ధహస్తుడు. దీంతో అతడిని భద్రతా దళాలు చాలా కాలం పట్టుకోలేకపోయాయి 2004 నుంచి ఇప్పటివరకు అతను 20కి పైగా ప్రధాన దాడుల్లో పాల్గొన్నట్లు భద్రతా సంస్థలు అంచనా వేస్తున్నాయి. వేలాది మంది సిబ్బందితో పెద్ద ఎత్తున చేపట్టిన ఆపరేషన్లు కూడా హిడ్మాను పట్టుకోలేకపోయాయి. ఎట్టకేలకు మారేడుమిల్లి అటవీ ప్రాంతాల్లో హిడ్మా, అతడి అనుచరులు షెల్టర్ తీసుకున్నారనే విశ్వసనీయ సమాచారం పోలీసులకు చిక్కింది. భద్రతా బలగాలు పెద్ద ఎత్తున

అక్కడికి చేరుకుని కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో హిడ్మాతో సహా ఆరుగురు మరణించినట్టు పోలీసులు తెలిపారు.

## క్రమంగా తగ్గుతున్న బంగారం ధరలు

➢ మొదటి పేజీ తరువాయి

కొనసాగుతోంది. అటు వెండి ధర సైతం కిలో రూ.1.56 లక్షలుగా ఉంది. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా బంగారం ధరలు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. ఈనెల 13వ తేదీన 10 గ్రాముల పసిడి రూ.1.30 లక్షల వద్ద ఉంది. ఐదు రోజుల వ్యవధిలో రూ.5వేల మేర తగ్గింది. వెండి కిలో రూ.1.70 లక్షలు ఉండేది. అప్పటితో పోలిస్తే దాదాపు రూ.15వేలు తగ్గింది. అప్పట్లో అంతర్జాతీయంగా ఔన్సు బంగారం 4200 డాలర్లుగా ఉండగా.. ఇప్పుడు 4010 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ప్రస్తుతం ఔన్సు 49 డాలర్లుగా ఉంది. ఈ ధరలను అనుసరించి దేశీయంగానూ ధరలు తగ్గుముఖం పట్టాయి. సాధారణంగా బంగారానికి, అమెరికాలోని వడ్డీ రేట్లకు విలోమ సంబంధం ఉంటుంది. ఫెడ్ వడ్డీ రేట్లు పెంచినప్పుడు బంగారం ధర పడుతుంది. తగ్గినప్పుడు పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అమెరికా డాలర్ బలపడటం, వచ్చే నెల ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు క్షీణించడంతో పసిడికి డిమాండ్ తగ్గింది. దీనికితోడు డాలర్ ఇండెక్స్ బలపడడమూ మరో కారణమని అనలిస్టులు పేర్కొంటున్నారు. అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ ముగిసిన నేపథ్యంలో కీలక ఎకనామిక్ డేటా ఈ వారం వెలువడనుంది. ఫెడ్ గత మీటింగ్‌కు సంబంధించిన మినిట్స్, సెప్టెంబర్ నెలకు సంబంధించి జాబ్స్ డేటా ఈ బుధ, గురువారాల్లో వెలువడనుంది. ఈ డేటా ఫెడ్ వడ్డీ రేట్ల నిర్ణయాన్ని, బంగారం ధరలను ప్రభావితం చేయనుంది. వాస్తవానికి వచ్చే నెలలో మరోమారు వడ్డీ రేట్లలో కోత ఉంటుందని తొలుత అంచనాలు ఉన్నప్పటికీ.. ఫెడ్ అధికారులు మాత్రం దీనిని తోసిపుచ్చుతున్నారు.

## రాజధాని ఢిల్లీలో మరోమారు బాంబు బెదిరింపులు

న్యూఢిల్లీ,నవంబరు18 దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. రాజధానిలోని పలు కోర్టులు, పాఠశాలలే లక్ష్యంగా బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు వెంటనే భద్రతా చర్యలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. సాకేత్ కోర్టు, పాటియాలా హౌస్ కోర్టు, తీస్ హజారీ కోర్టు సహా ఇతర జిల్లా కోర్టులకు మంగళవారం ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి. అంతేకాదు నగరంలోని ద్వారకా, ప్రశాంత్ విహార్ ప్రాంతాల్లోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలలను లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే భద్రతా చర్యలు చేపట్టారు. బృందాలుగా విడిపోయి కోర్టులు, పాఠశాలల ప్రాంగణాలకు చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా కోర్టు ప్రాంగణాలతోపాటూ పాఠశాలలను ఖాళీ చేయించిన అధికారులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. అంతేకాదు, నగరంలోని అన్ని జిల్లా కోర్టుల్లోని సిబ్బందిని అప్రమత్తం చేసి భద్రతా తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతం సోదాలు కొనసాగుతున్నాయి.

## జమ్మికుంటలో42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి సదస్సును విజయవంతం చేయండి.

**●బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జక్కె వీరస్వామిగౌడ్**



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 18/అక్షరం న్యూస్:

జమ్మికుంటలోని ఇందిరా నగర్ దినేష్ కన్వెన్షన్ హాల్ లో 19వ తేది ఉదయం 10 గ%శీ%టలనుండి సాయంత్రం 4 గంటల వరకు 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు హుజురాబాద్ నియోజకవర్గంలోని బీసీలు పార్టీలకు అతీతంగా తరలి రావాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జక్కె వీరస్వామిగౌడ్ పిలుపునిచ్చారు. జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతు మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.తిరుపతయ్య అధ్యక్షతన జరిగే ఈ సదస్సు కు రిటైర్డ్ ఐఏఎస్ టి.చిరంజీవులు కాకతీయ యూనివర్సిటీ ప్రొపెసర్ మురళి మనోహర్ ఎస్ జీవన్ కుమార్ హాజరై బీసీ రిజర్వేషన్ల పై దశ నిర్దేశం చేయనున్నారని హుజురాబాద్ నియోజక వర్గంలోని బీసీ కుల సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు ఉద్యోగస్తులు నిరుద్యోగులు విద్యార్థినివిద్యార్థులు మహిళలు బీసీ సమాజం పెద్ద సంఖ్యలో హాజరై సదస్సు విజయవంతం చేయాలని వీరస్వామిగౌడ్ కోరారు.తరతరాలుగా 78 ఏళ్లుగా బీసీ లను విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో అగ్రవర్ణ పార్టీలు మోసం చేస్తూనే ఉన్నాయని ఈ మోసాలను గ్రామీణ ప్రాంతాల్లోని బీసీలకు తెలియాలనే ఉద్దేశంతోనే నియోజకవర్గ సదస్సు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.బీసీ రిజర్వేషన్లు కోరుకునే వారందరు కూడా ఈ సదస్సుకు స్వచ్ఛందంగా కదలి వచ్చి వారి మద్దతు తెలియ జేయాలని ఇంకా ఎన్ని రోజులు అగ్రవర్ణ పార్టీల జెండాలు మోస్తారని ఇకనైనా సోయి తెచ్చుకొని మన ఓట్లు మనం వేసుకున్న రోజు రాజ్యాధికారం హస్తగతం అవుతుందని మనం ఒకరిని రిజర్వేషన్ అడుక్కునే దిశ నుండి వారికి ఇచ్చే దిశగా సోయి తెచ్చుకొని అడుగులు వేయాలని పార్టీలకు అతీతంగా బీసీలు ఒక్కటై రిజర్వేషన్లను అడ్డుకుంటున్న పార్టీల భరతం పట్టాలని వీరస్వామిగౌడ్ డిమాండ్ చేశారు.

## బసవ పున్నయ్య పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

**● నవతెలంగాణ పత్రిక నుండి తొలగించాలి**

**● తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్**



పెద్దపల్లి టౌన్ నవంబర్ 18 అక్షరం న్యూస్‌బీ

దళిత జర్నలిస్టు బండి విజయ్ కుమార్ ను అవమానపరుస్తూ సంఘం నుండి బహిష్కరించామని పత్రికా ప్రకటన చేసిన బసవ పున్నయ్య పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని, నవ తెలంగాణ పత్రిక నుండి వెంటనే తొలగించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బసవ పున్నయ్య ఒక దళిత ద్రోహి అన్నారు. నవ తెలంగాణ సంస్థలో పని చేస్తున్న అనేకమంది దళిత జర్నలిస్టులను కుట్రల తో అణచివేశాడని ఆరోపించారు. ప్రజల పక్షాన పని చేసే పత్రికలో పని చేస్తూ పేద దళిత వర్గాలను కించపరుస్తూ అవమానపరిచే విధంగా ప్రకటనలు జారీ చేయడం పట్ల వారు మండిపడ్డారు. దళితుల పక్షాన నిలవాల్సిన ఆ పత్రికలో దళితులను బహిష్కరిస్తున్నట్లు వార్తలు పెట్టడం దుర్మార్గం అన్నారు. ఇలాంటి వార్తలను ప్రచురిస్తున్న ఆ పత్రిక విలువలు కోల్పోయిందనడానికి నిదర్శనం అన్నారు. వెంటనే ఆ పత్రిక యజమాన్యం ఆయనను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆ పత్రిక కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు ల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఇటీవల జరిగిన ఎన్కౌంటర్‌పై న్యాయపరమైన విచారణ జరపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జూపాక శ్రీనివాస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శితోకల రమేష్ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శిగుమ్మడి వెంకన్న అంతర్గాం మండల కార్యదర్శి నాయకులు డిమాండ్ చేశారు .పార్టీ నాయకుల ప్రకటనలో, ఈ ఘటనను “బూటకపు ఎన్కౌంటర్”గా పరిగణిస్తున్నట్లు పేర్కొంటూ, మధ్య భారతంలోని ఖనిజ ప్రాంతాల్లో జరుగుతున్న ఆపరేషన్లు ఆదివాసీ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. హక్కుల సంఘాలు కోరుతున్నట్లు ‘ఆపరేషన్ కగార్’ను వెంటనే నిలిపివేయడం, అలాగే సిపిఐ మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చాలని వారు అభ్యర్థించారు.మారేడుమిల్లి ఘటనలో మరణించిన మాడవి హిడ్మా, హేమతో పాటు మరో నలుగురి మరణంపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో న్యాయ విచారణ జరగాలని కూడా డిమాండ్ చేశారు. అలాగే మధ్య భారత ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ క్యాంపులను తొలగించి, ప్రస్తుతం మొహరించిన సాయుధ బలగాలను వెనక్కి రప్పించాలని వారు పేర్కొన్నారు.

# పార్టీ కోటా అంటే యుద్ధమే

**●పార్టీ పరంగా బీసీ రిజర్వేషన్స్ ఇస్తే ఒప్పుకోము**

**●చరిత్రలో నిలిచేలా బిసి ఉద్యమాలను చేపడుతాం**

**●బిసి జేఏసి చైర్మన్ దాసరి ఉషా..**




పెద్దపల్లి టౌన్, నవంబర్18 అక్షరం న్యూస్

పార్టీపరంగా బీసీ కోటా అమలు చేస్తామంటే సర్కారుపై యుద్ధం తప్పదని, రాజ్యాంగ సవరణతోనే 42% బీసీ రిజర్వేషన్ల అమలుకు శాశ్వత పరిష్కారం చేకూరుతుందని బీసీ జేఏసి చైర్మన్ దాసరి ఉషా అన్నారు. మంగళవారం మూన్ గార్డెనులో బీసీ జేఏసీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి, బీసీ ఉద్యమ బలోపేతం కోసం పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా అన్ని కులలాకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జిల్లా జేఏసీలో చోటు కల్పించారు. వారందికి చైర్మన్ ఉష నియామక పత్రాలు అందజేశారు.

అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో దాసరి ఉషా మాట్లాడుతూ మేమెంతో మాకంతా అనే నినాదంతో బిసి రిజర్వేషన్ల సాధంకోసం ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లకోసం జరిగే ఉద్యమంలో అన్ని పార్టీల నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. చరిత్రలో నిలిచేలా బహుజనుల ఉద్యమాన్ని చేపడుతామని ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్య పాలన నినాదాన్ని ఎత్తుకుంటున్న పార్టీలు ప్రజలకు మాత్రం ప్రజాస్వామ్య పద్ధతిలో రిజర్వేషన్లు అమలు పరచడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నాయని ప్రశ్నించారు. రిజర్వేషన్ల సాధన కోసం బిసిల బలి కోరుతున్నారా అని ఉషా నిలదీశారు.

ఎంపీ గడ్డం వంశీకృష్ణతో ఫోన్లో మాట్లాడిన దాసరి ఉష బీసీ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరగా, ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు. బీసీ సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా బిసి జెఏసి వైస్ చైర్మన్ కొండి సతీష్, జెఏసి వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్, డాక్టర్ మంద భాస్కర్ యాదవ్, పెద్దపల్లి బీసీ యూత్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీధర్, సలేంద్ర కొమురయ్య, రజక సంఘం జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి లక్ష్మణ్, యాదవ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ నార్ల అంజయ్య, శాలివాహన సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి రాయమల్లు, బొల్లం భూమేష్ , అబ్దుల్ మాలిక్ ,కందుల సదాశివులు, తోట రాజ్ కుమార్, దేవరకొండ రాజేష్, విజయగిరి శ్రీనివాస్, మిట్టపల్లి శ్రీనివాస్, కలవేన రవి, చెలకల యుగేందర్ యాదవ్, ఎస్ శారద, కొమ్మరాజుల సతీష్, బీరం రవి, బోడకుంట సుభాష్, వెంకటేశ్వర్లు, భూమయ్య, దాసరి రామస్వామి, కన్నం రవీందర్, బి మల్లేశం, సదయ్య, కోమటిపల్లి రాజేందర్, అలువాల రాజేందర్, తూడి సురేష్, దొడ్డా అశోక్, ఎల్లస్వామి, బొంకూరి సదయ్య, బొంకూరి ఐలయ్య, తూడి శ్రీధర్, గాజుల రమేష్, వేముల నరేష్, మొగిలి బీరయ్య , అరుణక్క, ఈరోజు రాజేంద్రప్రసాద్, తమ్ముడు బోయిన రాజ్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన ఉధృతి

**●సమ్మె నాలుగో రోజుకు చేరింది**

**●అమరవీరుల స్తూపం నుంచి ర్యాలీ**

**● అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా**




పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 18 అక్షరం న్యూస్‌బీ

జిల్లాలో మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె నాలుగో రోజుకు చేరింది. భారీ సంఖ్యలో మహిళా కార్మికులు అమరవీరుల స్తూపం వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తాను చేరుకుని ధర్నా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.మధ్యాహ్న భోజన మహిళలు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత మా జీవితం మారుతుందని భావించినా, వాస్తవ పరిస్థితి మరింత దారుణంగా మారిందని వాపోయారు. నెలల తరబడి మెస్ బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు చెల్లించకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.లక్షలాది మంది విద్యార్థులకు భోజనం అందించాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వమే ఈరోజు సరైన నిధులను విడుదల చేయలేని స్థితికి చేరుకుందని ఆరోపించారు. నిత్యవసర సరుకులు కూడా అప్పుగా రాక, పాత అప్పులే తీర్చలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.మార్కెట్లో కోడిగుడ్డు ధర రూ.7 ఉన్నా ప్రభుత్వం మాత్రం రూ.4 మాత్రమే ఇస్తోందని, ఈ వ్యత్యాసంతో విద్యార్థులకు గుడ్లు అందించడం అసాధ్యమైందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీల మాదిరిగా గ్యాస్‌ను ఉచితంగా సరఫరా చేయాలని, గ్యాస్ కూడా ప్రభుత్వమే అందించాలన్న డిమాండ్‌ను బలంగా వినిపించారు.తమ సమస్యలను ఏ ప్రభుత్వం వచ్చినా పరిగణలోకి తీసుకోవడం లేదని, అందుకే గౌరవ వేతనం పెంచడంతో పాటు అవసరమైన నిధులు పూర్తిగా విడుదల చేసే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠకుల కళావతి, జక్కుల రాజేశ్వరి, ఎండి సలేహ, మేకల యశోద, లంక విజయ.

## బీసీ జేఏసీ బీసీ జిల్లా కన్వీనర్‌గా మిట్టపల్లి శ్రీనివాస్

పెద్దపల్లి టౌన్ నవంబర్ 18 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గా మిట్టపల్లి శ్రీనివాస్ కు నియామక పత్రం మంగళవారం బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు దాసరి ఉష అందించారు ఈ నియామకానికి సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్, బీసీ జిల్లా జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్, కోమటిపల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు



## డ్రగ్స్ రహిత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

**●జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**●మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తి స్థాయిలో నిషేధించాలి**

**●జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది చే మాదకద్రవ్యాల నిరోధన**

**●ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్-18 అక్షరం న్యూస్‌బీ

డ్రగ్స్ రహిత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాశాము మొత్తం భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి వేణు, డీసీపీ కరుణాకర్ లతో కలిసిలి జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది చే మాదకద్రవ్యాల నిరోధన ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మాదకద్రవ్యాలు నియంత్రణ కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, డ్రగ్స్ రహిత జీవన శైలి అనుసరిస్తూ, మన చుట్టూ ఉన్న ఎవరు డ్రగ్స్ బారిన పడకుండా మన వంతు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.

యువత జీవితాలను డ్రగ్స్ మహమ్మారి నాశనం చేస్తుందని, సరదా కోసం కూడా ఎటువంటి చెడు అలవాట్ల వైపు దృష్టి సారించవద్దని కలెక్టర్ సూచించారు. డ్రగ్స్ అమ్మకం కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి .వనజ, ఏసిపి గజి కృష్ణ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 18 అక్షరం న్యూస్:

రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు మంగళవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 170 ఖాళీ క్వార్టర్లు ఉండగా, మెడికల్, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 94 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 37 మంది ఉద్యోగులు హాజరై, 21 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ ఎస్వోటుజియం బి.వి.సత్య నారాయణ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డివై.పియం వి.సునీల్ ప్రసాద్, సివిల్ విభాగం అధికారి దుర్గం శ్రీనివాస్, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా వరి ధాన్యం కొనుగోలు

- సహకార సంఘం ఆధ్వర్యంలో 204 ధాన్యం కొనుగోలు ప్రారంభం
- ఇప్పటివరకు 43.50 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు
- అందుబాటులో గన్ని సంచులు
- 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ
- కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- జిల్లా సహకార శాఖ అధికారి శ్రీ మాల



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 18 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లాలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని పెద్దపల్లి జిల్లా సహకార శాఖ అధికారి శ్రీ మాల తెలిపారు. రబీ పంట సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రారంభమైన నేపథ్యంలో ఆమె అక్షరం ప్రతినిధితో మంగళవారం ప్రత్యేకంగా మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో 267 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇప్పటివరకు 204 కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని ఆమె వివరించారు. ఈ గ్రేడు వరి ధాన్యానికి 2389 రూపాయలు, స సాధారణ వరి ధాన్యానికి 2369 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించినట్టు ఆమె తెలిపారు. ఇప్పటివరకు తమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 5559 మంది రైతుల నుండి 43516 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు.

రైతులు మధ్య దళారులను నమ్మి తమ పంటను తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దని విధిగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు తమ ధాన్యం విక్రయించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు, కాంటాలు, ఫ్యాడి క్లీనర్స్, మైచరింగ్ మిషన్స్ అన్ని అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

17% మాచరింగ్ వచ్చిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని రైతులకు సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల కోసం షెడ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు అవసరమైన మంచి నీటి సౌకర్యం కల్పించినట్టు ఆమె వివరించారు.

అలాగే కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు లారీల ద్వారా కేటాయించిన మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నట్టు తెలిపారు.

వరి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత ట్యాబ్ ఎంట్రీ అయిన 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో దాన్యం డబ్బులు జమ చేస్తున్నట్టు ఆమె వివరించారు.

ఏలాంటి సమస్య లేకుండా దాన్యం కొనుగోలు ప్రక్రియ చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ తగిన సూచనలు అందిస్తున్నారని ఆమె తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే రైతులు ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకొస్తే తగిన చర్యలు తీసుకొని పరిష్కార మార్గం చూపుతామని అన్నారు.

## ఆసుపత్రులు విధిగా పీసీబీ, ఎన్ ఓ సి అధీకృత ఏజెన్సీతో టై-అప్ కలిగి ఉండాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ
- బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై జిల్లాస్థాయి సమీక్ష

పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 18 అక్షరం న్యూస్‌బీ



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్‌పై జిల్లాస్థాయి మానిటరింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ గారు కీలక సూచనలు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూజిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్స్, డయగ్నస్టిక్ సెంటర్లు తప్పనిసరిగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (%ూజదీ%) నుంచి %చీూజ% పొందాలని, అలాగే గుర్తింపు పొందిన బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏజెన్సీతో టై-అప్ చేసుకోవాలని ఆదేశించారు. బయోమెడికల్ వ్యర్థాలను ప్రభుత్వం జారీ చేసిన గైడ్‌లైన్స్ ప్రకారం వేరుచేసి (%ంవస్త్రతీవస్త్రతీఖ్‌ఱశీఅ%) అధీకృత ఏజెన్సీలద్వారా మాత్రమే డిస్పోజ్ చేయాలని స్పష్టం చేశారు. ఆసుపత్రులు బయోమెడికల్ వ్యర్థాలను మున్సిపల్ వ్యర్థాలతో కలిపి పారవేస్తే, భారీ జరిమానాలు విధించడం తో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ గారు మాట్లాడుతూమున్సిపల్ వ్యర్థాలలో బయోమెడికల్ వ్యర్థాలు కలిపిన ఏ సంస్థ పైనా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని ఆసుపత్రులు బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏజెన్సీలతో టై-అప్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బిక్షపతి గారు మాట్లాడుతూవేస్ట్ కలెక్షన్ రేట్లు రాష్ట్ర సలహా కమిటీ నిర్ణయిస్తుందని, వాటినే అనుసరించాలని చెప్పారు. ఏదైనా ఆసుపత్రి నుంచి వేస్ట్ సేకరించడానికి ఏజెన్సీ రాకపోతే, సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో రామగుండం ప్రభుత్వ ఆసుపత్రి %=మీ% డాక్టర్ కృపాబాయి, పీసీబీ అధికారి జ్యోతి, రామగుండం %×హీూ% ప్రతినిధి డాక్టర్ లక్ష్మీవేణి, మంథని మరియు సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్లు, ఇన్సినరేటర్ ప్రతినిధి సతీష్ వెంకట రమణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలి

- మహిళలకు రూ.2500/లు రూపాయలు ఇవ్వాలి
- జల్లె జయరాజు సిపిఎం పార్టీ మండల నాయకులు.



మహబూబాబాద్ /కేసముద్రం/నవంబర్ 18/అక్షరం న్యూస్:-

కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ముద్రకోల శ్రీను అధ్యక్షతన జరిగిన సమావేశానికి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న ఎన్నికల హామీలను పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. గ్యాస్ 500 రూపాయలకే అన్నారు కానీ 900ల వరకు గ్యాస్ ఏజెన్సీ వాళ్ళు వసూలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ నుండి సబ్సిడీ పడతలేదని అన్నారు. రాష్ట్రంలో వికలాంగులు ,వితంతువులు, వృద్ధులు అనేకమంది పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని అర్హులైన వారందరికీ తక్షణమే పెన్షన్లు ఇవ్వాలని. పెన్షన్లు తీసుకునే వాళ్లకు పెన్షన్లు పెంచుతామని చెప్పి పాత పద్ధతిలోనే పెన్షన్లు ఇస్తున్నారని తక్షణమే రెండు వేల16 రూపాయలను నాలుగు వేల 16 రూపాయలకు, 4016. రూపాయల నుంచి 6016రూపాయలకు పెంచాలని అన్నారు. అదేవిధంగా అర్హులైన మహిళలందరికీ నెలకు రూ .2500 రూపాయలు చెల్లించాలని, ఇందిరమ్మ సెకండ్ విడుతలో అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు చేయాలని ఇల్లు నిర్మించిన వారికి తక్షణమే బిల్లులు చెల్లించాలని, ఎస్సీలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయాసం పథకం ద్వారా అర్హులైన వారందరికీ రూ .12 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ సభ్యులు పుట్ట ముత్తయ్య కదరే రాజు సోమారపు ఎల్లయ్య పాల్గొన్నారు.

## సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 18/అక్షరం న్యూస్ :-

సిపిఐ కేసముద్రం మండల కౌన్సిల్ సమావేశం సోమవారం సాయంత్రం ఉప్పరపల్లిలో జరగగా సిపిఐ జెండా ఆవిష్కరణ చేసిన వీరబోయిన చంద్రయ్య అనంతరం కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ్ సారధి మాట్లాడుతూ సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఈనెల 20 తారీకున ప్రచార జాత గూడూరు మండల కేంద్రానికి విచ్చేస్తున్న సందర్భంగా జయప్రదం చేసేందుకు సిపిఐ శ్రేణులు ప్రయాసంగాల నాయకులు తీవ్రంగా కృషి చేయాలని విజయ్ సారధి అన్నారు సంపూర్ణ స్వాతంత్రం కొరకు పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు బ్రిటిష్ వాళ్ల నుంచి మన దేశ విముక్తి కొరకు వీరోచితమైన పోరాటం చేసింది కూడా సిపిఐ పార్టీ అని అన్నారు బ్రిటిష్ ఆగ్రహానికి ఆనాడు నిషేధానికి గురి అయిన ఏకైక పార్టీ అని ఆయన గుర్తు చేశారు దేశ స్వాతంత్ర పోరాటంలోనూ ఆ తర జరిగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ ఇటీవల కాలంలో జరిగిన ప్రత్యేక తెలంగాణ సాధనలో సిపిఐ పార్టీ మాత్రమే పోషించిందని దేశ స్వతంత్రం కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిర్వీర్యంగా పోరాటాలను త్యాగాలను నేటి యువతరానికి గుర్తు చేస్తూ ఈనెల 20, 21 వ తారీకు మహబూబాబాద్ జిల్లాలో జరిగే ప్రచార జాతను జయప్రదం చేసేందుకు అందరు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి,చొప్పరి శేఖర్,ఎర్రోజు కరుణాకర్, మడత నారాయణ, పూజారి రవి, దాసరి సాయిలు, యాకయ్య,చంద్రయ్య, ఐలయ్య, రాంబాబు,శీను, వెంకన్న, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'పెద్దపల్లి జిల్లా ర్యాంకులు పంట'

- ట్రాన్స్కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 18 అక్షరం న్యూస్

ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ లో ఉన్న 16 జిల్లాలలో అక్టోబర్ నెల లో ఉత్తమ పని తీరు మరియు ప్రతిభ కనబర్చిన సర్కిల్స్ ను, డివిజన్ లను చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి ర్యాంకులను వెల్లడించారు. మన పెద్దపల్లి జిల్లా కంపెనీ లో ప్రథమ స్థానం దక్కించుకుంది. పెద్దపల్లి డివిజన్ కంపెనీ లో ద్వితీయ స్థానంలో శ్రీ దాసరి తిరుపతి గారు, మంథని డివిజన్ తృతీయ స్థానంలో శ్రీ ప్రభాకర్ గారు సాధించారు. మరియు సబ్ డివిజన్ లలో ధర్మారం ప్రథమ,సుల్తానాబాద్ ద్వితీయ, కాల్వ శ్రీరాంపూర్ తృతీయ స్థానాలను సాధించారు. కంపెనీ లో మంచి స్థానాలు పొందినందుకు చాలా సంతోషంగా ఉందని ఇది పెద్దపల్లి జిల్లా లో పనిచేసిన ప్రతి ఒక్క ఉద్యోగి కృషిఫలితమే నని అందరూ ఇంజనీర్స్, అకౌంట్స్ స్టాఫ్ , ఓ%డ% ఎం స్టాఫ్ సమష్టి కృషి వల్లే సాధ్యమైందని పెద్దపల్లి జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ గంగాధర్ గారు తెలియచేశారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని సత్వరమే పరిష్కరిస్తూ, ఎక్కడా లో ఓల్టేజ్ సమస్యా లేకుండా అదనపు ట్రాన్స్ఫార్మర్ లను పెట్టిస్తున్నట్లు, వ్యవసాయ బావులకు, బోర్లకు తొందరగా కనెక్షన్ లను ఇస్తున్నట్లు , సబ్ స్టేషన్ లలో కరెంట్ పోయినా వెంటనే వేరే ఫీడర్ నుండి కరెంట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్.ఈ. పెద్దపల్లి గారు తెలిపారు. పెద్దపల్లి జిల్లా లో పని చేస్తున్న స్టాఫ్ అందరకు జిల్లాలో ర్యాంకుల పంట పండి నందులకు శుభాకాంక్షలు తెలిపారు. పెద్దపల్లి డివిజనల్ ఇంజనీర్ శ్రీ డి.తిరుపతి, మంథని డివిజనల్ ఇంజనీర్ శ్రీ ప్రభాకర్ గార్ల ఆధ్వర్యం లో మరియు శ్రీ గంగాధర్ ఎస్.ఈ గారి సారధ్యం లో జిల్లా లో ర్యాంకులు సాధించారు. ఇక ముందు కూడా ఇలాగే పెద్దపల్లి జిల్లా ర్యాంకులు సాధించాలని ,అందరూ కష్టపడి పని చెయ్యాలని ఎస్.ఈ.గారు కోరారు.

## ఏక్లాస్ పూర్ గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండల పరిధిలోని ఎక్లాస్పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ గంగాధరి దేవమ్మ-రామన్న, గంగాధరి సతీష్ నవీన్ రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ నాయకత్వంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని రామగుండం శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమాన్ రెడ్డి సీనియర్ నాయకులు గిట్ల శంకర్ రెడ్డి మడ్డి వెంకటేష్ గౌడ్ ఎక్లాస్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బరుపటి తిరుపతి సీనియర్ కాంగ్రెస్ నాయకులు లగిశెట్టి రాకేష్, అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నాయకులను ప్రజలను కాంగ్రెస్ పార్టీలో చేరే విధంగా ఉన్నాయని రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై నాతోపాటు అడుగులు వేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎక్లాస్పూర్ గ్రామ సర్పంచ్ , యువకులకు సాదర స్వాగతం పలికారు. రాబోయే కాలంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచ్ మరియు ఎంపీటీసీ జడ్పిటిసి ఎంపిటిసి ఎంపీపీ ఎన్నికలను క్లీన్ స్వీప్ చేసే విధంగా మండలంలోని నాయకులు కార్యకర్తలు తమ కార్యచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని సూచించారు.

## ఆశ నోడల్ సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం



పెద్దపల్లి టౌన్ నవంబర్ 18 అక్షరం న్యూస్‌బీ

జిల్లా అధికారుల కార్యాలయ సముదాయ భవనంలోని మినీ సమావేశ మందిరంలో ఆశ నోడల్ సూపర్వైజర్‌లకు సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ గారు అధ్యక్షత వహించి, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ వాణిశ్రీ ఆశల సమావేశాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించి, నెలవారీ సబ్జెక్ట్ ప్రాతిపదికగా వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని సూచించారు. ఆశా కార్యకర్తలు జ్వరాల సర్వే, డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు తొలిదశ రిజిస్ట్రేషన్ (%ఋఞతీశ్రీఎ =వస్త్రఱర్‌తీఖ్‌ఱశీఅ%) జరిగేలా, అలాగే ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించేలా ఆశలు పని చేయాలని, ఈ విషయంలో నోడల్ సూపర్వైజర్లు సమగ్ర బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు అయ్యేలా నోడల్ సూపర్వైజర్లు పర్యవేక్షణను బలోపేతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ కె. వి. సుధాకర్ రెడ్డి , సి. ఎచ్.ఓ. దయామని పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిరోధంపై ప్రజల ప్రతిజ్ఞ

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 18: మాదక ద్రవ్యాల నిరోధంపై జరుగుతున్న పోరాటంలో భాగస్వాములమవుతామనిరఘునాదపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రజల చేత పోలీసులు మంగళవారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రజలు డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ. నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండటానికి కృషి చేస్తామని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు తదితర సమాచారాన్ని అధికారులకు తెలియజేస్తామని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వ సం కల్పంలో భాగస్వాములమవుతామని ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ డి.నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఏఎస్ఐ కట్టమల్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ప్రారంభమైన 69వ రాష్ట్రస్థాయి అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ స్విమ్మింగ్ పోటీలు






రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 18 అక్షరం న్యూస్:

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్ లో రాష్ట్రస్థాయి అండర్ 14 బాలబాలికల స్విమ్మింగ్ పోటీలు రాష్ట్ర మినిమం వేజ్ అడ్వైజర్ బోర్డు చైర్మన్ బి జన ప్రసాద్, ఏసీబీ మడత రమేష్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల ద్వారా విద్యార్థి దశ నుండే మంచి క్రమశిక్షణ కలిగి మంచి అలవాట్లతో సమాజంలో మంచి గుర్తింపు పొందుతారని తెలిపారు. అలాగే యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండడానికి ఆటలు తోడ్పడతాయని తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ఎంతో తోడ్పడుతుందని అలాగే ప్రతి పాఠశాలలో ఒక ఆటల పీరియడ్ను తప్పనిసరి చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్జీ 3 జనరల్ మేనేజర్ సుధాకర్ రావు మాట్లాడుతూ సింగరేణి ఆధ్వర్యంలో ఉన్నటువంటి స్టేడియంలో అన్నింటిని సమాజ అభివృద్ధి కొరకు అందిస్తామని ఆటలకు అన్నివేళల సింగరేణి ముందుంటుందని తెలిపారు. ఆసంపల్లి లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ ఆసంపల్లి వాసు గారు మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో అన్ని రకాల క్రీడలకు మా ఫౌండేషన్ తరపున తోడ్పాటు అందిస్తున్నానని అలాగే అన్నివేళలా క్రీడలకు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. అలాగే ఐ ఎన్ టి సి నాయకులు పైసల్ శ్రీనివాస్ గారు ఎంతో చొరవ తీసుకొని సెంటినారు కాలనీలో స్విమ్మింగ్ నిర్వహణకు తోడ్పాటు అందించారని జెసిపి గారు కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్ జీ ఎఫ్ సెక్రటరీ లక్ష్మణ్ మాట్లాడుతూ మొదటిసారిగా రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలను పెద్దపెల్లి జిల్లాకు తీసుకురావడం గర్వంగా ఉందని అలాగే రాబోవు రోజుల్లో రాష్ట్రస్థాయి పోటీలను మరికొన్నిటిని ఈ జిల్లాలో నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా సహకరించిన సింగరేణి జిఎంకు ప్రజాప్రతినిధులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి అక్కపాక సురేష్, ప్రకాశంంగం రాష్ట్ర బాధ్యులు శోభారాణి, కే శ్రీనివాస్, పిటా సంగం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ సురేందర్, దాసరి రమేష్ టోర్నమెంట్ అబ్జర్వర్ ఆర్ శ్రీనివాస్, టెక్నికల్ అఫీషియల్ శశి కుమార్, శ్రీకాంత్ వ్యాయ విద్య ఉపాధ్యాయులు శైలజ మాధవి జావీద్ వెంకటేష్, దుర్గాప్రసాద్, ఖాజాబీ రేణుక సతీష్ ఎం శ్రీనివాస్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్‌లో ఘనంగా సోషల్ ఫెస్ట్



పెద్దపల్లి టౌన్ నవంబర్ 18 అక్షరం న్యూస్

గాయత్రి విద్యానికేతన్ స్కూల్ లో సోషల్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం అధ్యక్షులు అల్లెంకి శ్రీనివాస్ మరియు కారస్పాండెంట్ రజనీ దేవి ఆధ్వర్యంలో జరిగింది విద్యార్థులు చారిత్రక స్మారకాలు, పురాతన దేవాలయాలు, వాస్తుశిల్ప నమూనాలు, పరిశ్రమలు అలాగే పెద్దపల్లి జిల్లా ముఖ్య ప్రదేశాలు ఆకర్షణీయంగా ప్రదర్శించారు కరీంనగర్ కేబుల్ బ్రిడ్జ్, ఇస్రో రాకెట్, భారత పార్లమెంట్, ఇండియా గేట్, అయోధ్య, తిరుమల తిరుపతి దేవస్థానం, సమ్మక్క%–%సారలమ్మ జాతర, తాజ్ మహల్, ఎన్టీపీసీ వంటి మోడల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ఫెస్ట్ యొక్క థీమ్ "మీ జిల్లా గురించి తెలుసుకోండి" విద్యార్థులు బొమ్మలమ్మ గుట్ట, బోగుల్ల గుట్ట, అండాలమ్మ దేవాలయం, గంపేశ్వర ఆలయం, రామగిరి కిలా వంటి చాలామందికి తెలియని ప్రదేశాలను ప్రదర్శించి అవగాహన కలిగించారు. వారి కృషి, నిబద్ధత ద్వారా ఈ ప్రదర్శనకు విశేష విలువ వచ్చింది. పుస్తకాల ద్వారా మాత్రమే కాక, ప్రత్యక్ష అనుభవం ద్వారా కూడా వారు చాలా నేర్చుకున్నారు సోషల్ టీచర్లు రిజ్వాన్, తేజస్విని, కృష్ణవేణి, కావ్య మార్గదర్శకత్వం అందించారు తల్లిదండ్రులు ఈ ప్రదర్శనను సందర్శించారు మరియు దీన్ని విజయవంతం చేశారు. వారి సహకారం మరియు మద్దతు మరింత ఉత్సాహాన్ని నింపింది. ఈ ఫెస్ట్ విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత, వినూత్న ఆలోచనలను బయటకు తేచ్చే విధ%శీ%గా నిలిచింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక పోషకులు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



పెద్దపల్లి టౌన్ నవంబర్ 18 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు విద్యార్థిని విద్యార్థులకు, గ్రంథాలయ పాఠకులకు పాటల పోటీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కె. అనురాధ టీచర్ ముఖ్య అతిథిగా విచ్చేసి పాటల పోటీని ప్రారంభించారు ఇట్టి పోటీలకు వివిధ పాఠశాలల నుండి దాదాపు 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా టీచర్లు డి. కవిత, ఏ. మౌనిక వ్యవహరించారు ఈ కార్యక్రమంలో టీచర్ ఎం.డి హుస్సేన్ ,గ్రంథాలయ జూనియర్ అసిస్టెంట్ గఫార్ మరియు గ్రంథాలయ సిబ్బంది వై. మౌళి, యూనిస్ కాద్రి , స్వరూప, వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



పెద్దపల్లి టౌన్ నవంబర్ 18 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు విద్యార్థిని విద్యార్థులకు, గ్రంథాలయ పాఠకులకు పాటల పోటీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కె. అనురాధ టీచర్ ముఖ్య అతిథిగా విచ్చేసి పాటల పోటీని ప్రారంభించారు ఇట్టి పోటీలకు వివిధ పాఠశాలల నుండి దాదాపు 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా టీచర్లు డి. కవిత, ఏ. మౌనిక వ్యవహరించారు ఈ కార్యక్రమంలో టీచర్ ఎం.డి హుస్సేన్ ,గ్రంథాలయ జూనియర్ అసిస్టెంట్ గఫార్ మరియు గ్రంథాలయ సిబ్బంది వై. మౌళి, యూనిస్ కాద్రి , స్వరూప, వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం లక్ష్యం ..ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను నేడు స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్శనలో ఆసుపత్రిలో జరుగుతున్న కొత్త భవన నిర్మాణం, వార్డుల ఆధునీకరణ, అత్యవసర సేవల విస్తరణ, పరిశుభ్రతపర్యావరణ నిర్వహణ వంటి పలు అంశాలను అధికారులు సమీక్షించారు. అసుపత్రి మౌలిక వసతుల మెరుగుదలకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని సంబంధిత శాఖల ఇంజినీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ హర్ష గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రోగుల కోసం అవసరమైన పరికరాలు, సిబ్బంది, అత్యవసర సేవలను మరింత బలోపేతం చేయడానికి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

## 19న హైదరాబాద్ లో జరిగే కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 18/అక్షరం న్యూస్ :-

సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ సందర్భంగా కామ్రేడ్ సిపి రెడ్డి గారు రాసినఏరిన రచనలు అనే పుస్తకా ఆవిష్కరణ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ పుస్తకావిష్కరణ సభను జయప్రదం చేయాలని స్థానిక కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు బట్టు నాగేశ్వరరావు అధ్యక్షతన పోస్టర్ ఆవిష్కరణ చేయడంజరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్ల నాయకులు శివారపు శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి భారత విప్లవోద్యమంలో చేసిన కృషి గొప్పదని, ఈ దేశ చరిత్రలో విప్లవోద్యమాన్ని బలోపేతం చేయటంలో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఈ వ్యవస్థ మార్పు కోసం భారత విప్లవోద్యమాన్ని అభివృద్ధి చేయడానికి ప్రపంచంలో వివిధ దేశాల పోరాట చరిత్రలను అధ్యయనం చేసి,రచనలు చేసి ప్రతిఘటన పోరాట రూపశిల్పిగా,మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాంతకర్తగా పేరు ప్రఖ్యాతలు పొందాడన్నారు. భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయటానికి కామ్రేడ్ సి పి రెడ్డి తన కాలమంతా కృషి చేశాడు. ఆయన నుండి మనం నేర్చుకోవాలి. ఆయన ప్రబోధించిన లోతైన సిద్ధాంత అవగాహనను ఆయన సహసోపేతమైన ఆచరణ మనం నేర్చుకోవాలి. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ప్రతిఘటన పోరాట రూపశిల్పి,గొప్ప విజ్ఞానవేత్త,మార్క్సిస్టు- లెనినిస్టు సిద్ధాంతకర్త ప్రజల్ని ఆకట్టుకునే మంచి రచయిత,ఉద్యమ నిర్మాత,దేశమంతా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన మహా విప్లవోద్యమ నేత సిద్ధాంతం,ఆచరణ,క్యాడర్, లీడర్ అన్ని మేళవించుకున్న గొప్ప మేధావి కామ్రేడ్ పుల్లారెడ్డి అని అన్నారు. దేశంలో (ఎం-ఎల్) పార్టీలను ఐక్యం చేయడానికి ఎనలేని కృషి చేస్తూ అమరత్వం చెందాడని,ఆయన ఆశయాల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కమిటీ నాయకులు మనిగంటి సుధాకర్, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిట్టగడుపుల వెంకన్న, హమాలి యూనియన్ కేసముద్రం మండల అధ్యక్షులు బండి రాజు, మన కార్మిక సంఘం జిల్లా నాయకులు బెజ్జంకి బ్రహ్మాచారి, ఐఎఫ్టియు కేసముద్రం పట్టణ నాయకులు కే వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు జరిగే నష్టపై పోరాట కార్యాచరణ



రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 18 అక్షరం న్యూస్:

తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు లోని టీబీజీకేస్ కార్యాలయంలో కేంద్ర కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గత సమావేశం నిర్ణయాల అమలు పై చర్చ,నిర్ణయాలు, ప్రస్తుత ప్రభుత్వ,యాజమాన్య నిర్ణయాలతో కార్మికులకు జరిగే నష్టం పై పోరాట కార్యాచరణ ఇతర తక్షణ అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.. ఈ సమావేశానికి యూనియన్ చీఫ్ జనరల్ సెక్రటరీ,కేంద్ర ఉపాధ్యక్షులు, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు ఏరియా ఉపాధ్యక్షులు మరియు ఆర్జి 3 ఎపిఏ ఏరియా నుండి హాజరైన నాయకులు నాగేల్లి సాంబయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, పాశం శ్రీనివాస్ రెడ్డి, బోయిన్పల్లి శ్రీకాంతారావు, నడి పెల్లి ప్రదీప్ రావు చిలకలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ కార్మికులకు ఉచిత పరీక్షలు

పెద్దపల్లి టౌన్ నవంబర్ 18 అక్షరం న్యూస్

బసంత్ నగర్ లోని అల్ట్రా టెక్ సిమెంట్ లిమిటెడ్ కార్మికులకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆల్ట్రాటెక్ ట్రక్ యార్డ్ లారీ ట్రాన్స్పోర్ట్ లో గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షలు కంటి పరీక్షల వైద్య శిబిరం ఏర్పాటు చేసారు ఆల్ట్రాటెక్ లాజిస్టిక్ డిప్యూటీ మ్యానేజర్ మధుకర్ సంగా, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సేల్స్ ఆఫీసర్ నాగరాజు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఫార్చ్యూన్ మెడ్ కేర్ ఆసుపత్రి కరీంనగర్ వారి సౌజన్యంతో, నేత్ర వైద్య నిపుణులు డా. భవ్య సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో బీపీ, షుగర్ అవసరమైన వారికి ఇసిజీ, 2డి ఎకో, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మ్యానేజర్ లాజిస్టిక్స్ సయ్యద్ మునీర్ జానీ, భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ డీలర్లు, శాంతనో జాంబరే, రవీందర్ రెడ్డి, ఆసుపత్రి క్యాంప్ ఇంచార్జ్ గజవెల్లి గణేష్ పాల్గొన్నారు



# నషా ముక్త్ భారత్ నిర్మాణానికి ప్రజల సహకారం అత్యంత ముఖ్యం, ప్రతి ఒక్కరు పోరాటం చేయాలి పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

- మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ.



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా, అమ్మకం వంటి కార్యకలాపాలను పూర్తిగా అరికట్టే దిశగా ప్రభుత్వం చేపడుతున్న “నషా ముక్త్ భారత్” కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ప్రస్తుత సమాజాన్ని, యువత ను మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉంచడం కోసం ప్రజల సహకారం అత్యంత అవసరమని ప్రతి ఒక్కరు బాధ్యత గా పోరాటం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగారామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బంది, సీపీఓ సిబ్బంది తో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని సీపీ పేర్కొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఇతరులను కూడా దూరంగా ఉండేలా చైతన్యం కల్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల విక్రయం, వినియోగం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచార అందించాలని అన్నారు. యువతలో అవగాహన పెంచేందుకుగాను స్కూళ్లు, కాలేజీలలో ప్రత్యేకఅవగాహన కార్యక్రమాలను రామగుండం పోలీస్ కమీషనరేట్ లో నిర్వహించడం అదేవిదంగా గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా పై ప్రత్యేకంగా నిఘా పెట్టి వారిని పట్టుకోవడం అదేవిదంగా మత్తుకు బానిసలుగా మారి సేవించే వారిని పట్టుకొని తల్లితండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ కి నిర్వహించడం రిహాబ్లేటేషన్ సెంటర్లకు పంపించడం జరుగుతుంది .నషా ముక్త్ భారత్ లక్ష్యాన్ని సాధించాలంటే ప్రజల యువత సహకారం కీలకమని, డ్రగ్‌లను నిర్మూలన చర్యలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీసులు మరింత కఠిన చర్యలు వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏవో శ్రీనివాస్, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు రాజేంద్రప్రసాద్ చంద్రశేఖర్ గౌడ్, బాబురావు, నార్కోటిక్ వింగ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఆర్ ఐ లు శ్రీనివాస్ వామనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణ ధ్యేయంగా పనిచేయాలి




జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వాములమవుతామని రామగుండ%శీ% నగర పాలక సంస్థ సిబ్బందిచే అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు “నషా ముక్త భారత్ అభియాన్ “ లో భాగంగా మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో నిర్వహించిన కార్యక్రమంలో సామూహిక డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్ప%శీ%లో భాగస్వాములమవుతామని విద్యార్థినీ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. మాదక ద్రవ్యాల వినియోగం కారణంగా జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా డ్రగ్స్ ఫ్రీ ఇండియా పోస్టర్లు ప్రదర్శించడంతో పాటు ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేసి ధృవీకరణ పత్రం పొందాలని క్యూ ఆర్ కోడ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వి. రామన్ , అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఆర్ ఓ. ఆంజనేయులు, ఎ సి పి శ్రీహరి , అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , సంపత్ , ప్రభుత్వ పాటశాల , కళాశాల ల ప్రిన్సిపాళ్లు మల్లా రెడ్డి , సంజీవయ్య, వార్డు అధికారులు , మెప్మా , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామగుండంలో రూ.4.33 కోట్ల కళ్యాణలక్ష్మి షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ

- ప్రతి ఆడబిడ్డ కళ్లలో సంతోషం చూడడమే లక్ష్యం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్




జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్‌కు చెందిన 433 మంది కళ్యాణలక్ష్మి, షాదీ ముభారక్ లబ్ధిదారులకు రూ.4,33,50,228 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు:“ప్రతి ఆడబిడ్డ కళ్లలో సంతోషం చూడడమే నా లక్ష్యం. ఏ పేద కుటుంబం కూడా సహాయం లేకుండా ఉండకూడదు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తున్నాం” అని పేర్కొన్నారు. అంతర్గం మండలంలో రూ.2 కోట్లతో, పాలకుర్తి మండలంలో రూ.2 కోట్లతో మహిళాభవన్%-%ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపడతామని తెలిపారు.

రామగుండం నగర అభివృద్ధి విషయానికి వస్తే “ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజ్, లైటింగ్ పూర్తి స్థాయిలో మెరుగుపరుస్తున్నాం.”“రామగుండంలో 1x800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం చర్యలు జరుగుతున్నాయి.”“సింగరేణి నిధులతో రూ.25 కోట్లతో సింగర్ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు వేస్తున్నాం.”అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి బుద్దుల శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమంగా అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లబ్ధిదారులు, అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు ఒక్కటైనా నెరవేర్చారా

- కాంగ్రెస్ పాలనలో కాంటా,కరెంటు కష్టాలా.
- మాజీ మంత్రి హరీష్ రావు.



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 18/అక్షరం న్యూస్ :-

వరంగల్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని బిఆర్ఎస్ మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ప్రశ్నించారు. మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు పత్తి రైతులతో మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి అధ్వానంగా తయారైందన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు నుంచి కాంటా వరకు అన్ని సమస్యలేనని విమర్శించారు. సమయానికి ఎరువులు అందక,కరెంటు సరిగ్గా రాక, రైతుబంధు రుణమాఫీ చేయక,బోనస్ ఊసే ఎత్తక రైతులను దగా చేశారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మేలుకోకపోతే తెల్ల బంగారాన్ని తీసుకొచ్చి జూబ్లీహిల్స్ ప్యాలెస్ ముందు పోస్తామని హెచ్చరించారు. ఇప్పటివరకు 60 సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎంకు పత్తి రైతుల పరిస్థితిపై కేంద్రానికి విన్నవించే అవకాశం రాలేదా అని ప్రశ్నించారు. ఉప ఎన్నికలలో గెలిచేందుకు విచ్చలవిడిగా డబ్బులు పంచిన రేవంత్ రెడ్డి రైతులకు మద్దతు ధర కల్పించలేకపోతున్నారా అని దుయ్యబట్టారు. ఎల్ వన్,ఎల్ టు,ఎల్ త్రీ విధానం కపాస్ యాప్ లో 8-12 శాతం ఉండాలన్న నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధరలపై పత్తి రైతులకు అరచేతిలో వైకుంఠం చేతల్లో నరకం చూపిస్తున్నారని విమర్శించారు. గత సంవత్సరం మాదిరిగానే 12 క్వింటాల పత్తిని కొని రైతులను ఆదుకోవాలని అన్నారు. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు రవిచంద్ర,తక్కెళ్లపల్లి రవీందర్ రావు,సత్యవతి రాథోడ్, రెడ్యానాయక్,మాలోత్ కవిత, శంకర్ నాయక్, రాకేష్ రెడ్డి, నీలం దుర్గేష్,శ్రీనాథ్ రెడ్డి,ఊకంటి యాకూబ్ రెడ్డి, రావుల రవిచంద్ర రెడ్డి, నజీర్ అహ్మద్, కముటం శ్రీను, రవీందర్ రెడ్డి, ఘనపారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అకాలమరణంలోనూ ఇద్దరి జీవితాలకు వెలుగులిచ్చిన ఆటో మొబైల్ వ్యాపారి

- దుఃఖంలో కూడా కార్నియాలను దానం చేసిన కుటుంబం
- కార్నియాలను సేకరించిన సదాశయ ఫౌండేషన్

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఆటోమొబైల్ రంగంలో మూడు దశాబ్దాలకుపైగా నమ్మకం, సేవ, మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచిన వ్యాపారవేత్త వాసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి (60) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మరణం పట్టణ వ్యాపార, సామాజిక వర్గాల్లో తీవ్ర విషాదాన్ని కలిగించింది. స్థానిక శ్రీనగర్ కాలనీలో నిర్వహిస్తున్న వెల్కమ్ ఆటోమోటివ్స్, అలాగే లక్ష్మీ ఆటోమోటివ్ పేరుతో టీవీఎస్ సబ్ డీలర్‌గా వాహనాలు, స్పేర్ పార్ట్స్ విక్రయం చేస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఆయన.. వ్యాపారవేత్త మాత్రమే కాదు, ఎన్నో కుటుంబాల అండగా నిలిచిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. “కస్టమర్ కాదు%ౠ% స్వంత మనిషి” అనే భావంతో ప్రతి ఒక్కరిని ఆదరించే స్వభావం ఆయన ప్రత్యేకత అని స్థానికులు పేర్కొన్నారు. అకాలమరణంలోనూ మానవత్వం చిరస్థాయిగా నిలిచింది. సదాశయ ఫౌండేషన్ వాసు సహకారంతో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఈ నేత్రాలతో ఇద్దరు అంధులకు చూపు ప్రసాదం లభించడంతో, “సత్యనారాయణ రెడ్డి గారు ఈ లోకాన్ని విడిచిపోయినా%ౠ% ఆయన చూపు మాత్రం మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపుతోంది” అని పలువురు అన్నారు.

దుఃఖంలోనూ ఉన్నత సేవకు అంగీకరించిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, లగిశెట్టి, చంద్రమౌళి, మారెల్లి రాజిరెడ్డి, భీష్మాచారి, వాసు, అనంతరాములు, కవిత, చంద్రశేఖర్ తదితరులు అభినందించారు. ప్రజాప్రతినిధులు, వ్యాపారవర్గాలు కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల నాయకులతో సమీక్ష సమావేశం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

పాలకుర్తి అంతర్గం మండలల ముఖ్య నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలతో. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మక్కాన్సింగ్ సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి కార్యకర్తల సమన్వయం, ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా తెలియజేయడం వంటి అంశాలపై చర్చ జరిగింది.

ఎమ్మెల్యే మాట్లాడుతూ, “అందరూ ఒక్కటిగా పని చేస్తేనే పార్టీ విజయాలు సాధిస్తుంది. ప్రజల అభివృద్ధి కోసం ఏకతాటిపై కృషి చేయాలి” అని సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- నిర్దేశిత లక్ష్యం మేరకు 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలిలి
- రామగుండం కార్పొరేషన్ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. మంగళవారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పని తీరు పై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ అరుణ శ్రీ (లోకల్ బాడీస్)లి తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. టీ.యూ.ఐ.డి.ఎఫ్ క్రింద ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పనులు నాణ్యతను ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. నగర్ కార్పొరేషన్ పరిధిలో ఆదాయ మార్గాలు పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్దిష్ట లక్ష్యం ప్రకారం 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలని, వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ సకాలంలో రెన్యువల్ అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని అన్నారు. రోడ్ల పై చెత్త ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, రోడ్డుపై ఒక ప్లాస్టిక్ కవర్ కూడా ఉండటానికి వీలు లేదని, చెత్త సేకరణ సరైన షెడ్యూల్ ప్రకారం జరగాలని అన్నారు. ఈ సమావేశంలో ఈఈ మున్సిపల్ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐబొమ్మ రవిని ఎన్‌కౌంటర్ చేయాలి

## సి కళ్యాణ్ సంచనల వ్యాఖ్య

హైదరాబాద్,నవంబర్18 :మూవీ పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు రవిని ఎన్ కౌంటర్ చేయాలని ప్రముఖ నిర్మాత సీ. కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం తెలుగు ఫిలిం ఛాంబర్ మీడియా సమావేశం నిర్వహించింది. మూవీ పైరసీకి పాల్పడుతోన్న ఐబొమ్మ రవిని అరెస్ట్ చేసినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్ చెప్పారు ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధులు. అనంతరం ఛాంబర్ ప్రతినిధులు మూవీ పైరసీపై మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్మాత సీ. కల్యాణ్ మాట్లాడుతూ.. కోట్లు పెట్టి సినిమా తీస్తే పైరసీ చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైరసీతో మూవీ ఇండస్ట్రీక్రి వేల కోట్ల నష్టం వాటిల్లేలా చేసిన రవిని అరెస్ట్ చేసిన ప్రభుత్వానికి, పోలీస్ డిపా÷-టం÷-మెంట్ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పోలీస్ డిపా÷-టం÷-మెంట్?ను సినీ ఇండస్ట్రీ తరుపున త్వరలో సన్మానిస్తామని చెప్పారు. నిర్మాత చదలవాడ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలోనే అత్యుత్తమంగా తెలంగాణ పోలీస్ వ్యవస్థ పనిచేస్తుందని ప్రశంసించారు. ఐబొమ్మ సైట్ నిర్వాహకుడు రవిని అరెస్ట్ చేసేందుకు పోలీసులు చాలా కష్టపడ్డారని కొనియాడారు. బడ్జె పెంచి సినిమా టికెట్ రేట్లు భారీగా పెంచుతున్నారని.. ఇది తప్పన్నారు. బ్జడెట్‌లో 90 శాతం ఆర్టిస్టులకి ఇస్తున్నారని.. ఆ భారం ప్రేక్షకుల మీద పడుతుందని అన్నారు. చిత్ర పరిశ్రమకు పెను సవాలుగా మారిన ’ఐబొమ్మ’ పైరసీ వెబ్‌సైట్ కింగ్‌పిన్ ఇమ్మడి రవి అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. దమ్ముంటే నన్ను పట్టుకోండి అంటూ పోలీసులకే సవాల్ విసిరిన రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. విదేశాల నుంచి హైదరాబాద్ వచ్చిన రవిని కూకట్‌పల్లిలో అదుపులోకి తీసుకుని కటకటాల్లోకి నెట్టారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహ సిల్దార్ ప్రేమ్ కుమార్



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్18/ అక్షరంన్యూస్:
ఎల్లారెడ్డి మండలకేంద్రంలో నిఅన్నాసాగర్ వరికొనుగోలుకేంద్రాన్నితహ సిల్దార్ ప్రేమ్ కుమార్ మంగళవారం పరిశీ లించారురైతులతో మాట్లాడి వరిధాన్యం కొ నుగోలులో ఎదురవుతున్నఇబ్బందుల గు రించి అడిగితెలుసుకున్నారుఈ సందర్భం గామాట్లాడుతూకేంద్రాలలో రైతులకు ఎటు వంటిఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తూకంచేసిన ధాన్యాన్ని వెం టనే రైస్ మిల్లులకు తరలించాలని కేంద్ర ని ర్వాహకులకు సూచించారు ఈ కార్యక్రమం లో ఏపీఎం రామనారాయణగౌడ్ సిసిరమే ష్ గౌడ్ వివోఏఆంజనేయులుఏఎంసి డైరెక్ట ర్ గంగారెడ్డి రైతులు పాల్గొన్నారు

## మాధక ద్రవ్యాలనిరోధానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్18/ అక్షరంన్యూస్:
నషాముక్త్ భారత్ అభియా న్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాదక ద్రవ్యాలనిర్మూలనపై ఎల్లారెడ్డి ము న్సిపాలిటీలోప్రతిజ్ఞకార్యక్రమం నిర్వహిం చారుఈ కార్యక్రమంలోమునిసిపల్ మేనేజ ర్ వాసంతి మహిళా సంఘాల సభ్యులు ఆ ర్పీలుమున్సిపల్ సిబ్బంది స్థానిక మహిళ లతో ప్రతిజ్ఞ చేయించారు మాదక ద్రవ్యాల వాడకాన్నినిరోధించేందుకు యువతను వా టి నుంచి దూరంగా ఉంచిసమాజంలో అవ గాహన పెంచేందుకు సంయుక్తంగా మాదక ద్రవ్యాలనిరోధకప్రతిజ్ఞచేశారుఈ సందర్భం గా వారుమాట్లాడుతూమాదకద్రవ్యాలు కు టుంబాలనునాశనంచేస్తున్నాయనియువత భవిష్యత్తును అందకారంలోకి నెట్టుతు న్నాయని అన్నారు అనంతరం మునిసిపల్ మేనేజర్ వాసంతిమాట్లాడుతూ మాదకద్ర వ్యాలనిరోధానికి ప్రతిఒక్కరూకృషి చేయా లని అన్నారు సమాజం మాదక ద్రవ్యాల నుంచివిముక్తిపొందడానికి ప్రతి కుటుంబం బాధ్యతగావ్యవహరించాలని మున్సిపాలి టీస్థాయిలోప్రత్యేకడ్రైవ్‌లు అవగాహన శిబి రాలు కొనసాగుతాయనితెలిపారు అనంత రం అధికారులు డ్వాక్రా మహిళా సంఘాల ప్రతినిధులందరికీ ప్రతిజ్ఞపత్రాలను అందిం చి ప్రజల్లో చెడు వ్యసనాల ప్రమాదాలపై ప్రచారం కొనసాగించాలని సూచించారు

## ఎమ్మెల్యే చేతులమీదుగా ముస్లింవెల్ఫేర్ కమిటీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 18/ అక్షరంన్యూస్:
ఎల్లారెడ్డి పట్టణంలో ముస్లిం వెల్ఫేర్ కమిటీ రూపొందించిన2026 నూత న సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ తనచేతుల మీదుగా ఆవిష్కరించారుఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూకమిటీ చేపడుతున్న సామాజిక సేవలు ప్రశంసనీయమని సమా జ అభివృద్ధికిఇలాంటి కార్యక్రమాలు మార్గ దర్శకంగా నిలుస్తాయని తెలిపారుఈ సం దర్భంగా ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు షేక్ గయాజుద్దీన్ మాట్లాడుతూప్రతి ఏడా ది సామాజికఅవసరాలనుదృష్టిలో ఉంచు కుని క్యాలెండర్‌ను రూపొందించడం జరు గుతుందని ఈఏడాది కూడాఅదే ఉద్దేశం తో ప్రజలకుఉపయోగపడేలా క్యాలెండర్ నుసిద్ధంచేశామని తెలిపారుఈ కార్యక్రమం లో కమిటీ ఉపాధ్యక్షుడు ముక్రం అలీ అజీ జుర్ రహమాన్ క్యాషియర్ షేక్ అహ్మద్ జాయింట్ సెక్రటరీ యండి అహ్మద్ పాష సలహాదారుడు మొహమ్మద్ లియాకత్ అలీ కమిటీ సభ్యులు యూనుస్ సాదిఖ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు కు రుమ సాయిబాబా పిఏసిఏస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసి డెంట్ ఆశమొల్ల సాయిబాబా తదితరులు స్థానిక నాయకులు పాల్గొన్నారు

# మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

- **జిల్లాలో విడుదల చేయనున్న 2.72 కోట్ల చేప పిల్లలు**
- **స్టేషన్ ఘనపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 18: మత్స్యకారుల ఆర్థిక స్థితిగతులను మరింత మెరుగు పర్చి వారి జీవితాలలో నిరంతర వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలం లోని ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం ఉచిత చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆశ్వరావుపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు నీల ఆగయ్య

అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే కడియం హాజరై మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ.123 కోట్లు విలువైన ఉచిత చేప పిల్లలు పంపిణీ చేసే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగా ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ లో 5.70 లక్షల చేప పిల్లలు, అలాగే మూడు కుంటలలో 6.81 లక్షల చేప పిల్లలను విడుదల చేయనున్నట్లు తెలిపారు. మత్స్య సంపదను పెంచి మ త్స్యకారులు



ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం అంకిత భావంతో కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో అవసరమైన 2.72 కోట్ల చేప పిల్లలను పంపిణీ చేసేందుకు మత్స్య శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు, నియోజక వర్గ సంపూర్ణాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1400 కోట్లు మంజూరు చేసిందని, రాబోయే స్థానిక సంస్థల ఎ న్నికలలో గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడే వారిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు, లింగాల జగదీష్ చందర్ రెడ్డి, లింగాజీ, బొల్లం అజయ్ మ ణికంఠ, కోళ్ల రవిగౌడ్, నామాల బుచ్చయ్య, జనగామ ఆర్డీవో గోపిరామ్, జిల్లా మత్స్య శాఖ అధికారి రాణా ప్రతాప్, నీల రాజు, తహసీల్దార్ పణికిషోర్, ఎండీ బాషుమియా,గొరిగె రవి, పర్మకడారి రవి సిద్దేశ్, రంగోజు ఈశ్వరయ్య, ధర్మారెడ్డి, కడారి రవితదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి స్కూల్ విద్యార్థులకు ఫైర్‌స్టేషన్ అవగాహన సదస్సు





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
అడ్డగుంటపల్లి కృష్ణవేణి స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులలో అప్రమత్తత పెంపుదల లక్ష్యంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గోదావరిఖని ఫైర్ స్టేషన్‌ను సందర్శించి అక్కడి కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించారు.

ఫైర్ స్టేషన్ అధికారులు విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి, ఎలా నివారించాలి, అత్యవసర సమయంలో అనుసరించాల్సిన చర్యలు వంటి అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ఫైర్ స్టేషన్‌లోని విభిన్న విభాగాలను కూడా ప్రత్యక్షంగా చూపిస్తూ అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన పోలీసు సిబ్బంది విద్యార్థులకు "నేటి విద్యార్థులే రేపటి దేశ రక్షకులు. అప్రమత్తత ప్రతి ఒక్కరికి అవసరం" అని సూచించారు.

ఫైర్ స్టేషన్ సిబ్బంది సహకారంతో విద్యార్థులు ప్రత్యక్ష ప్రదర్శనల్లో పాల్గొని పలు ముఖ్యమైన అంశాలను తెలుసుకున్నారు. ప్రమాదాలను అరికట్టే విధానాలు, అత్యవసర సేవల ప్రాధాన్యతపై వారికి అవగాహన కలిగింది.

కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని "విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి ఇలాంటి కార్యాక్రమాలు ఎంతో దోహదం చేస్తాయి" అని అభిప్రాయపడ్డారు.






## నటి హేమ తల్లి కన్నుమూత..

**వెక్కి వెక్కి ఏడ్చిన సీనియర్ నటి**

తెలుగు చిత్ర పరిశ్రమలో లేడీ కమెడియన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ప్రేక్షకులను నవ్విస్తూ, భావోద్వేగాలకు గురిచేస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి హేమ దుఃఖ సాగరంలో మునిగిపోయింది. ఆమె తల్లి కోళ్ల లక్ష్మి (80) కన్నుమూశారు. సమాచారం ప్రకారం, గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధులతో పాటు పలు అనారోగ్య సమస్యలు భాదపడుతున్న లక్ష్మి సోమవారం రాత్రి (నవంబర్ 17) ఆకస్మికంగా తుదిశ్వాస విడిచారు. తల్లి మరణవార్త తెలిసిన హేమ వెంటనే తన స్వగ్రామం రాజోలు చేరుకున్నారు. హేమ తల్లి పార్థీవ దేహాన్ని చూసి ఆమె బోరున విలపించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇప్పటికే సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు పెద్ద ఎత్తున సంతాపం తెలియజేస్తున్నారు. గతంలో డ్రగ్స్ కేసులో అరెస్టై బయటకు వచ్చిన సమయంలో కూడా హేమ మాట్లాడుతూ,నేను జైలుకెళ్లడం చూసి మా అమ్మ తట్టుకోలేకపోయింది%ా% అప్పటి నుంచి ఆమె ఆరోగ్యం క్షీణించింది" అని చెప్పిన విషయం మరోసారి గుర్తు చేసుకుంటున్నారు అభిమానులు. లక్ష్మి అంత్యక్రియలు నేడు రాజోలులో ఆమె కుమారుడు కోళ్ల శ్రీనివాస్ వద్ద నిర్వహించారు. తల్లి మరణంతో తీవ్ర వేదనలో ఉన్న హేమ తన తల్లితో దిగిన పలు పాత ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ భావోద్వేగానికి లోనయ్యారు.

## పట్టాలకెక్కనున్న జై హనుమాన్




తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన 'హనుమాన్' కి సీక్వెల్‌గా 'జై హనుమాన్' చిత్రాన్ని ప్రకటించారు దర్శకుడు ప్రశాంత్. ఇందులో ప్రధాన పాత్రలో కన్నడ స్టార్ నటుడు రిషబ్ శెట్టి పోషించనున్నారు. ఈ సినిమాను అనౌన్స్ చేసి చాలా కాలమే అయింది. దీనికి సంబంధించి రిషబ్ లుక్‌ను కూడా విడుదల చేశారు. కానీ ఇంకా కార్యరూపం దాల్చలేదు. అయితే రిషబ్ బిజీగా ఉండటం, డేట్స్ కుదరక ఈ సినిమా ఇంకా సెట్స్ మీదకి వెళ్లలేదని టాక్. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం పట్టాలెక్కేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. వచ్చే ఏడాది జనవరి నుంచి రిషబ్ వరుసగా ఐదారు నెలలు ప్రశాంత్ వర్మకి కాల్షీట్స్ ఇచ్చినట్లు చిత్ర బృందం నుంచి సమాచారం అందింది. ఈ చిత్రం కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది శుభవార్తే అవుతుంది.అయితే ఈ సినిమా డిలే అవ్వడానికి దర్శకుడు ప్రశాంత్ వర్మ, ÷-రెమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నిరంజన్ రెడ్డితో ఉన్న విభేదాలు, ఆర్థిక లావాదేవీలు కూడా ఓ కారణమని తెలుస్తుంది. అయితే దర్శకనిర్మాతలు ఇద్దరు ఆ రచ్చను ఫిల్మ్‌ఛాంబర్‌లో పెట్టారు. వారే ఇష్యూకి సొల్యూషన్ ఇస్తారని దర్శకుడు ఇటీవల ఓ లేఖ ద్వారా తెలిపారు.





## మహారాణి నయన అడుగు పెట్టింది



నందమూరి బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని ఓ చిత్రం తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో కథానాయికగా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేశారు. మంగళవారం నయన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ సినిమాలో నయనతార మహారాణి పాత్రలో కనిపించనున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. నయనతారకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ 'సముద్రమంత ప్రశాంతతను, తుపాను అంత బీభత్సాన్ని తనలో మోసే రాణి మా సామ్రాజ్యంలోకి అడుగుపెట్టనుంది' అంటూ వీడియో పంచుకున్నారు త్వరలోనే ఈ చిత్రం నుంచి మరిన్ని అప్‌డేట్స్ వస్తాయని వెల్లడించింది. నవంబర్ 26న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానున్నట్లు తెలిపింది.

## ఈ సీజన్‌లోనూ కెప్టెన్‌గా పాట్ కమిన్సే !




సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు కొత్త కెప్టెన్‌ను నియమిస్తారనే ప్రచారానికి యాజమాన్యం ఫుల్?స్టాప్? పెట్టింది. వచ్చే సీజన్‌లోనూ పాట్? కమిన్సే కెప్టెన్?గా ఉంటారంటూ సోషల్? మీడియాలో ఓ పోస్టర్?ను షేర్? చేసింది. గతంలో కూడా సన్?రైజర్స్? హైదరాబాద్? తమ కెప్టెన్ పేరును ధ్రువీకరించింది. కానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. తాజాగా సోమవారం నవంబర్ 17న, ఫ్రాంచైజీ తన '%శ%' హ్యాండిల్‌లో ఆస్ట్రేలియన్ పాట్ కమిన్స్?ను మూడోసారి %బా=ఎ% కెప్టెన్‌గా కొనసాగుతారని స్పష్టం చేసింది.దీంతో వరుసగా మూడోసారి ఫ్రాంచైజీ పగ్గాలు చేపట్టనున్నారు. ఇదిలా ఉండగా కమిన్స్? ప్రస్తుతం వెన్ను గాయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. గాయం కారణంగా యాషెస్? టెస్ట్?కు దూరమయ్యాడు. దీంతో నవంబర్? 21 నుంచి ఇంగ్లాండ్?తో ప్రారంభమయ్యే సిరీస్? ఓపెనర్?లో స్టీవ్?స్మిత్? ఆస్ట్రేలియాకు కెప్టెన్?గా వ్యవహరించనున్నాడు. అయితే డిసెంబర్? 4 నుంచి బ్రిస్బేన్?లో ప్రారంభమయ్యే రెండో టెస్ట్?కు పాట్? కమిన్స్? ఫిట్?గా ఉంటాడని అంతా భావిస్తున్నారు.సన్‌రైజర్స్ హైదరాబాద్ 2026 ఐపీఎల్ కోసం తమ జట్టును నియమించుకొని, అందులో ఎనిమిది మందిని పేర్లు ప్రకటించింది. వారు మహమ్మద్ షమీని లఖ్?నవూకు రూ.10 కోట్లకు (100 మిలియన్ రూపాయలు) కొనుగోలు చేశారు. వారు ఆడమ్ జంపా, రాహుల్ చాహర్, వియాన్ ముల్డర్‌తో సహా అనేక మంది ఆటగాళ్లు ఉన్నారు. మినీ-వేలంలో ఆటగాళ్లను కొనుగోలు చేయడానికి సన్‌రైజర్స్ వద్ద ఇప్పుడు ?25.50 కోట్లు మిగిలి ఉన్నాయి. దీని వల్ల జట్టు స్లాట్‌లను పూరించడానికి మరో 10 మంది ఆటగాళ్లను పొందేందుకు వీలు కలుగుతుంది. ఎందుకంటే నియమాలు ప్రతి జట్టు గరిష్ఠంగా 25 మంది ఆటగాళ్లను కొనుగోలు చేయడానికి అనుమతిస్తాయి. ఇటీవలి సీజన్లలో బాగా రాణించిన కోర్ జట్టును నిలుపుకుంది. కమిన్స్? కెప్టెన్సీలో, హైదరాబాద్ 2024 లో రన్నరప్‌గా నిలిచింది. కానీ 2025 సీజన్‌లో తమ ప్రదర్శనను కొనసాగించడంలో విఫలమై ప్లేఆఫ్‌కు అర్హత సాధించలేకపోయింది. ఆ జట్టు 14 మ్యాచ్‌ల్లో ఆరు విజయాలు, ఏడు ఓటములు, ఒక డ్రాతో ఆరో స్థానంలో నిలిచింది.ఇదిలా ఉండగా ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న పాట్ కమిన్స్ 2014లో సన్‌రైజర్స్ కెప్టెన్సీని చేపట్టాడు.

# వన్డేల సిరీస్‌కు కెప్టెన్ పై సందిగ్ధత

సౌతాఫ్రికాతో జరగబోయే కీలకమైన వైట్-బాల్ సిరీస్‌కు ముందు టీమిండియాకు కెప్టెన్సీ సమస్య ఎదురైంది. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ గాయం కారణంగా ఇప్పటికే తొలి టెస్ట్ నుంచి తప్పుకోగా, రెండో టెస్టుకు కూడా అందుబాటులో ఉండే అవకాశం లేదు. దీంతో రాబోయే మూడు వన్డేల సిరీస్‌కు కెప్టెన్‌గా ఎవర్ని సెలక్ట్ చేయాలనే దానిపై సందిగ్ధత నెలకొంది. గాయం కారణంగా గిల్ దూరమైన నేపథ్యంలో, వైస్-కెప్టెన్ కూడా అందుబాటులో లేకపోవడంతో కెప్టెన్సీ రేసులో ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు ముందున్నారు. భారత జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా దక్షిణాఫ్రికా టెస్ట్ సిరీస్‌కు దూరమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. కోల్‌కతాలో జరిగిన తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో స్వీప్ షాట్ ఆడుతున్నప్పుడు గిల్ మెడలో నొప్పి రావడంతో కేవలం మూడు బంతులు మాత్రమే ఆడి మైదానాన్ని వీడాడు. బీసీసీఐ ప్రకారం, గిల్‌కు మెడ పట్టేయడం జరిగింది. దీంతో తొలి టెస్టుకు పూర్తిగా నవంబర్ 22న గౌహతిలో ప్రారంభం కానున్న రెండో టెస్టుకు కూడా గిల్ దూరమయ్యే అవకాశం ఉంది. గిల్ ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో యువ ఆల్-రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని జట్టులోకి తీసుకున్నారు. రెండో టెస్టు ఇంకా ప్రారంభం కాకముందే, నవంబర్ 30న రాంచీలో మొదలు కానున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌పై దృష్టి మళ్లింది. సిరీస్ కోసం జట్టును త్వరలోనే ప్రకటించ౯నున్నారు. రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వన్డే సిరీస్‌కు కూడా



అందుబాటులో ఉండకపోవచ్చు. అలాగే వైస్-కెప్టెన్‌గా ఉన్న శ్రేయాస్ అయ్యర్ కూడా గాయం కారణంగా దూరంగా ఉండటంతో కెప్టెన్సీపై క్లారిటీ లేదు. దీనితో టెస్ట్ వైస్-కెప్టెన్ రిషభ్ పంత్, సీనియర్ ఆటగాడు కేఎల్ రాహుల్ కెప్టెన్సీ రేసులో ప్రధాన పోటీదారులుగా నిలిచారు. జట్టులో రాహుల్‌కు ఉన్న అనుభవం, సీనియారిటీని దృష్టిలో ఉంచుకుని అతనికి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశం ఎక్కువగా ఉంది. నిరంతరం అన్ని ఫార్మాట్లలో ఆడుతున్నం దున గిల్‌కు ఈ సిరీస్‌లో విశ్రాంతినిచ్చి టీ20 సిరీస్‌కు సిద్ధం చేసే అవకాశం కూడా ఉంది. సౌతాఫ్రికాతో జరగబోయే ఈ వన్డే సిరీస్‌తో ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా తిరిగి జట్టులోకి రానున్నారు. ఈ సిరీస్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు చాలా కీలకం. ఆస్ట్రేలియా పర్యటనలో తమ ఫామ్ నిరూపించుకున్నప్పటికీ వారు స్థిరంగా రాణించాల్సిన అవసరం ఉంది. వరల్డ్ కప్ 2027 కోసం పోటీలో ఉండాలంటే, సౌతాఫ్రికాపై ఆ తర్వాత వచ్చే మ్యాచ్‌లలో వారి మంచి ప్రదర్శన చాలా ముఖ్యమైనది. మిగిలిన వన్డే మ్యాచ్‌లు డిసెంబర్ 3న రాయ్‌పూర్, డిసెంబర్ 6న విశాఖపట్నంలో జరగనున్నాయి. వన్డేల తర్వాత ఇరు జట్ల మధ్య ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్ కూడా ఉంది.




# రెండో టెస్ట్ కోసం ప్యాడ్‌ను తీసేసి ప్రాక్టీస్!

సౌతాఫ్రికాతో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా 30 పరుగుల తేడాతో ఓడిపోయిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత బ్యాట్స్‌మెన్‌లు సౌతాఫ్రికా స్పిన్నర్ల బౌలింగ్‌లో పరుగులు తీయడానికి చాలా కష్టపడ్డారు. ఈ సమస్యను అధిగమించేందుకు భారత జట్టు ఇప్పుడు వినూత్నంగా, చాలా సాహసోపేతమైన ప్రాక్టీస్ విధానాన్ని మొదలుపెట్టింది. ఈ స్పెషల్ ట్రైనింగులో ఆటగాళ్లకు గాయాలయ్యే ప్రమాదం ఉన్నా, దాన్ని లెక్కచేయకుండా బ్యాటర్లు ముమ్మరంగా సాధన చేస్తున్నారు. గువహతిలో నవంబర్ 22 నుంచి జరగబోయే రెండో టెస్టుకు ముందు టీమ్ ఇండియా అనుసరిస్తున్న ఈ గంభీరమైన ప్లాన్ వివరాలు చూద్దాం. కోల్‌కతాలో జరిగిన మొదటి టెస్టులో వైఫల్యం తర్వాత, భారత బ్యాటర్లు ప్రత్యేకంగా స్పిన్నర్లను ఎదుర్కోవడానికి ఒక వినూత్న వ్యూహాన్ని అనుసరించారు. బ్యాట్స్‌మెన్‌లు ఒక ప్యాడ్‌ను తీసేసి (ముందు కాలుకు ఉండే ప్యాడ్) సుమారు మూడు గంటల పాటు స్పిన్నర్ల బౌలింగ్‌ను ఎదుర్కొని ప్రాక్టీస్ చేశారు. ముందు కాలుకు ప్యాడ్ లేకుండా బ్యాటింగ్ చేయడం అంటే, బంతి కాలికి లేదా ఇతర భాగాలకు తగిలితే గాయమయ్యే ప్రమాదం ఉంటుంది. ఇది ఒక పాత పద్ధతి. దీని ద్వారా బ్యాట్స్‌మెన్‌లు బంతిని కేవలం తమ ముందు ప్యాడ్‌తో అడ్డుకోవడానికి ప్రయత్నించకుండా, బ్యాట్‌ను మాత్రమే ఉపయోగించి ఆడటానికి అలవాటు పడతారు. భారత లెఫ్ట్ హ్యాండర్లలో బ్యాక్ ఫుట్‌పైకి వెళ్లి ఆడే ధోరణి ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాక్టీస్ వారికి స్పిన్నర్ల బౌలింగ్‌ను ముందుకు వచ్చి ఆడటానికి, ప్యాడ్‌ను కాకుండా బ్యాట్‌ను ఎక్కువగా



ఉపయోగించడానికి సహాయపడుతుంది. సోమవారం జరిగిన ఐచ్ఛిక ప్రాక్టీస్ సెషన్‌కు సీనియర్ సభ్యుల్లో రవీంద్ర జడేజా సహా కేవలం ఆరుగురు ఆటగాళ్లు మాత్రమే హాజరయ్యారు. లెఫ్ట్ హ్యాండర్ సాయి సుదర్శన్ ముందు కాలుకు ప్యాడ్ లేకుండా దాదాపు మూడు గంటల పాటు సాధన చేశాడు. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ గాయం కారణంగా రెండో టెస్ట్‌కు దూరమయ్యే అవకాశం ఉండటంతో, సుదర్శన్ అతని స్థానాన్ని భర్తీ చేసే ఛాన్స్ ఉంది.

మొదటి టెస్ట్‌లో స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్‌గా ఆడి, ఆశించిన స్థాయిలో రాణించని ధ్రువ్ జురెల్ కూడా సుదర్శన్ లాగే ఒక ప్యాడ్ తీసి ప్రాక్టీస్ చేశాడు. గువహతి టెస్ట్‌లో కూడా టీమ్ మేనేజ్‌మెంట్ అతన్ని అదే పాత్రలో కొనసాగించే అవకాశం ఉంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, బ్యాటింగ్ కోచ్ సీతాంశు కోటక్ దగ్గరుండి సుదర్శన్ ప్రాక్టీస్‌ను పర్యవేక్షించారు. బ్రేక్ సమయంలో గంభీర్ వారిద్దరితో ఎక్కువ సమయం మాట్లాడటం కనిపించింది. స్పిన్నర్లకు వ్యతిరేకంగా ధైర్యంగా ఆడినప్పటికీ, ఈ ఇద్దరు బ్యాటర్లు పేస్ బౌలర్లను ఎదుర్కోవడంలో మాత్రం కొద్దిగా ఇబ్బంది పడ్డారు. పేస్ బౌలర్ల ముందు సుదర్శన్, జురెల్ అప్పుడప్పుడు ఇబ్బంది పడ్డారు. నెట్ బౌలర్ల స్వింగ్ బంతులకు కూడా వారి బ్యాట్‌కు ఎడ్జ్ తగలడం గమనించవచ్చు. గిల్ రెండో టెస్ట్ ఆడటం దాదాపు అసాధ్యం కావడంతో, యువ ఆల్‌రౌండర్ నితీష్ రెడ్డిని సౌత్ ఆఫ్రికా ఎ తో జరుగుతున్న ఇండియా ఎ సిరీస్ నుంచి వెనక్కి పిలిపించి, కోల్‌కతాకు తీసుకువచ్చారు. అయితే, అతను ఈ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు.

## త్వరలోనే ఉస్తాద్ భగత్ సింగ్ పూర్తి

**దర్శకుడు హరీష్ శంకర్ కీలక ప్రకటన**

గబ్బర్‌సింగ్ తర్వాత పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ , హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' కొన్ని సన్నివేశాలు మినహా ఈ చిత్రం షూటింగ్ దాదాపుగా పూర్తయింది. మరో పక్క పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సాంగ్‌లో వింటేజ్ లుక్‌ను రివీల్ చేశారు. మళ్లీ ఇప్పటిదాకా సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ లేదు. అయితే సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ త్వరలోనే రిలీజ్ చేస్తామంటూ ఇటీవల టీమ్ చిన్న హింట్ ఇచ్చిన సంగతి తెలిసిందే! తాజాగా దర్శకుడు హరీష్



శంకర్ అధికారికంగా వెల్లడించారు. అల్లరి నరేష్ హీరోగా నటించిన '12ఎ రైల్వే కాలనీ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హరీష్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా అప్‌డేట్ గురించి అడగ్గా... 'చిన్న కరెక్షన్... ఉస్తాద్ గురించి చిన్న న్యూస్ ఉండదు. పెద్ద న్యూస్ ఉంటుంది. డిసెంబరులో ఫస్ట్ సాంగ్ వస్తుంది. త్వరలోనే డేట్ చెబుతాం. డిసెంబర్ 31కి మీకు జోష్ వస్తుందందని చెప్పగా ఫ్యాన్స్ ఫుల్ జోష్ ఫీలయ్యారు. పవన్‌కల్యాణ్ సరసన రాశీఖన్నా, శ్రీలీల నాయికలుగా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీవల రాశీఖన్నా కూడా చిత్రీకరణ పూర్తి చేసుకుంది. అలాగే పవన్‌కు సంబంధించిన షూట్ మొత్తం పూర్తయింది.

## పాల్వంచ ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మిక తనికి చేసిన ఎమ్మెల్యే

- అసౌకర్యాలపై అధికారుల నిలదీత, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయండి
- అన్ని హంగులతో పాల్వంచ ప్రయాణ ప్రయాంగనాన్ని నిర్మించబోతున్నాం.
- నిధుల ప్రతిపాదనలు ప్రభుత్వం, లిమిటెడ్ కంపెనీలకు సమర్పించాం.
- భవన సముదాయాల ప్రతిపాదలలు సిద్ధం చేసేబాధ్యత ఆర్టీసీ అధికారులదే కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/పాల్వంచ/ నవంబర్ 18/ అక్షరం న్యూస్: అన్ని హంగులతో పాల్వంచ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణాన్ని నిర్మించబోతున్నాం అని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తలిపారు. మంగళవారం పాల్వంచ బస్ స్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు కలుగుతున అసౌకర్యాలపై ప్రయాణికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనిరాగా సంబంధిత అధికారులను నిలదీశారు. ప్రణాళిక ప్రకారం సౌకర్యాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. నూతన ప్రాంగణం నిర్మాణం కొరకు, వసతుల ఏర్పాటు కొరకు నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించామని త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. తాత్కాలిక ఉపశమనం కాకుండా పాల్వంచ ప్రయాణ ప్రాంగణంలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే విధంగా అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అన్ని హంగులతో పాల్వంచ బస్టాండ్ ను ప్రయాణికులకు అందుబాటులో తీసుకొస్తామని, ప్రజల ప్రయాణానికి అనుకూలమైన వాతావరణం సృష్టించడమే తమ ప్రాధాన్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే. సుజాత, డి.ఎస్.పి సతీష్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా, ఆర్టీసీ డిపో మేనేజర్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, పాల్వంచ సిఐ సతీష్ కుమార్, ఎస్సైలు సుమన్, జీవన్ రాజ్, నాయకులు డి సుధాకర్, శనగారపు శ్రీనివాసరావు, చెరుకూరి శేఖర్ బాబు, గౌస్ పాషా మున్సిపల్ డిఈ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ' స్కాలర్ షిప్ గడువు పొడిగింపు

- ముస్లింలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి మైనారిటీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యాకూబ్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/నవంబర్ 18/అక్షరం న్యూస్:

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారు అందిస్తున్న "ఆశ" స్కాలర్ షిప్ లకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీ ఈ నెల 30 వరకు పొడిగించడం జరిగిందని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్ధులకు రూ.15 వేలు, డిగ్రీ విద్యార్ధులకు 75 వేలు, పీజీ విద్యార్ధులకు 2,50,000, ఐఐటి విద్యార్ధులకు 2లక్షలు, ఐఐఎం విద్యార్ధులకు 5 లక్షలు, వైధ్య విధ్యార్ధులకు 4,50,000 చొప్పున, విదేశాలలో చదువుతున్న వారికి 20 లక్షలు సంవత్సరానికి అందజేయటం జరుగుతుందన్నారు. విద్యార్ధులు గత సంవత్సరంలో సాధించిన పరీక్షా ఫలితాల్లో 75 శాతం మార్కులు పొంది, కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షల నుండి 6 లక్షల లోపు కలిగిన భారతీయ విద్యార్ధులందరికి ఈ స్కాలర్షిప్ లు పొందటానికి అర్హులన్నారు. అర్హత, ఆసక్తి కల విద్యార్ధులు ఈ నెల 15 వ తేదీ లోపు (ఎస్బిఐ ఆశా స్కాలర్షిప్ ) వెబ్ సైట్ నందు తమ మార్కుల జాబితా, ఆధార్, ఫీజులు చెల్లించిన రశీదు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్ పుస్తకం, ఫోటోతో ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ముస్లిం విద్యార్ధిని, విద్యార్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కొరకు 8520860785, 8886934260, నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

# విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

- విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి.
- అవసరమైన మౌలిక వసతులు కల్పనకు సహకరిస్తాను.
- విద్యార్థులకు పౌష్టిక ఆహారం, సౌకర్యాలు అందించడంలో నిర్లక్ష్యం వహించొద్దు ఎమ్మెల్యే: కూనంనేనీ సాంబశివరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్ 18/అక్షరం న్యూస్: విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు అంకితభావంతో మసులుకోవాలని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని జ్యోతిరావు పూలే బాలికల గురుకులం, కేటీపీఎస్ ప్రాథమికో ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా అధికారులతో కలిసి తనిఖీ చేశారు. అక్కడ ఉన్న వసతులు, భోజనం తరగతి గదులను కలయ తిరుగుతూ విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెబుతున్నటువంటి పాఠాలను తమ మెదడులోకి ఎక్కించుకొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, నిత్యం సామాజిక పరిస్థితులు ప్రపంచంలో వస్తున్న మార్పులు పట్ల పూర్తి అవగాహన పెంచుకోవాలని, కమ్యూనికేషన్స్ స్కిల్స్ పట్ల పూర్తి



పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. తల్లితండ్రులు కాయ కష్టం చేసుకుంటూ వారు పడుతున్న బాధలు తమ పిల్లలకు రావద్దని సరైన విద్య అందించడానికి నిత్యం పరితపిస్తూ ఉంటారని తల్లితండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల అంకితభావంతో తల్లితండ్రుల స్థానాన్ని తీసుకొని సమాజ పట్ల వారి భవిష్యత్ పట్ల సరైన సలహాలు సూచనలు ఇస్తూ వారి ఉన్నత కోసం కృషి చేయాలని, విద్యార్థులకు అందవలసిన పౌష్టికి ఆహారం, వసతులు పట్ల నిర్లక్ష్యం వహించకుండా నాణ్యత పాటిస్తూ నిత్యం పర్యవేక్షించాలని, అవసరమైన మౌలిక వసతులు కల్పనకు ఎమ్మెల్యేగా తన సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా, సీఐ సతీష్, ఎస్సై లు సుమన్, జీవన్ రాజ్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, అడుసుమిల్లి సాయిబాబా ఉప్పుశెట్టి రాహుల్, ఎంఈఓ రామ్మూర్తి, నాయకులు శనగరపు శ్రీనివాసరావు, గౌస్, పాఠశాల ప్రిన్సిపల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్కర పరిస్థితిలో ప్రజలకు అండగా నిలిచేందుకు 'జనసేవాదళ్'

- శతవసంతాల వేడుకలతో సిపిఐ కు పూర్వ వైభవం.
- శతవసంతాల ముగింపు వేడుకలకు వేలాదిమంది జనసేవాదళ్ కార్యకర్తలను సిద్ధం చేస్తున్నాం
- సంక్షోభ సమయంలో ప్రజలకు భరోసా కల్పించేందుకు యువతకు శిక్షణ.
- సామాజిక సేవా కార్యక్రమాల్లో జనసేవాదళ్ భాగస్వామ్యం కావాలి.
- భద్రాద్రి జిల్లా నుంచి మూడు వేలమంది ఎర్ర సైనికులను సిద్ధం చేస్తున్నాం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే : కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్ 18/ అక్షరం న్యూస్:

సిపిఐ శతవసంతాల వేడుకలతో పూర్వ వైభవం రానున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని కాల్వ భాస్కర్ మామిడి తోటలో ఏర్పాటు చేసిన జనసేవాదళ్ శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్కర పరిస్థితిలో ప్రజలకు అండగా నిలిచేందుకు 'జనసేవాదళ్' కార్యకర్తలను 80దశకంలోనే సీపీఐ అగ్రనేత చంద్ర రాజేశ్వరరావు ఏర్పాటు చేశారని, సంక్షోభ సమయంలో విపత్కర పరిస్థితుల్లో, సామాజిక సేవా కార్యక్రమాల్లో జనసేన సభ్యులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వందేళ్ళగా జనం గుండెల్లో సిపిఐది మహెూన్నత స్థానం అని, ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని అన్నారు. 100ఏండ్ల సుధీర్ఘ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మికవర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో లక్షలాది మందితో జరగనున్న సిపిఐ శత వసంతాల ముగింపు వేడుకల భారీ బహిరంగ సభ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది యువతి యువకులను జనసేన శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి బహిరంగ సభకు సిద్ధం చేస్తున్నట్లు ఈ నేపథ్యంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 10 శిబిరాలను ఏర్పాటు చేసి మూడు వేల మంది జన సేవాదళ్ వాలంటీర్లతో బహిరంగ సభ ప్రదర్శనలో కదం తొక్కించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ .కే.సాబీర్ పాషా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావ, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, సప్క నాగేశ్వరరావు పద్మజ, వరక అజిత్, నాయకులు నరహరి నాగేశ్వరరావు, వైఎస్ .గిరి, వేములపల్లి శ్రీను, మోహన్, ఎస్ .కే.గౌస్ పాషా, సుజన్, శ్రీను, కృష్ణ, శంకర్, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రతిజ్ఞ..

- పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి..
- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 18/అక్షరం న్యూస్:

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నశాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత నిర్మూలనకై ప్రతిజ్ఞ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన నిర్వహించారు. మంగళవారం పాత మున్సిపల్ ఆవరణలో మెప్మా ఆర్పీలు ఓబీలు సంఘ సభ్యులు పలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎల్లప్పుడు జాగ్రత్తగా ఉండాలని పాఠశాలలకు కళాశాలకు వెళ్లే విద్యార్థులు సక్రమంగా వెళ్తున్నారా..? లేదా అని దానిపై పూర్తి సమాచారం తెలుసుకోవాలన్నారు. డ్రగ్స్ మత్తులో పడి బానిసలుగా మారుతున్నారని అలాంటి వారి వారి పట్ల అధికారులకు సమాచారం అందించాలని ఆయన అన్నారు. నేను డ్రగ్స్ కు దూరం దూరంగా ఉంటానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు సరఫరా చేసే వారి పట్ల సమాచారం తెలిసిన యెడల అధికారులు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జూనియర్ అకౌంటు ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఏ ఈ వికాస్, టిపిబిఓ దీపిక, సీనియర్ అసిస్టెంట్ లు వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అపూర్వలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# దేశంలో బిజేపిది అరాచక పాలన

- కేంద్రం నరహత్యలకు పాల్పడుతోంది
- హిడ్మా ది ముమ్మాటికీ బూటకపు ఎన్ కౌంటరే , ఏక పక్షంగా కాల్చి చంపారు.
- ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ జరపాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ నవంబర్ 18 /అక్షరం న్యూస్:

మావోయిస్టు కేంద్రమిటీ సభ్యుడు మాడవి హిడ్మాతో పాటు మరో ఐదుగురిది ముమ్మాటికీ బూటకపు ఎన్ కౌంటరే అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్ కౌంటర్ల పేరుతో నరహత్యలకు పాల్పడుతోందని ఆవేదనవ్యక్తం చేశారు. అసలు ఎన్ కౌంటర్ అంటే ఇరు పక్షాలు ఎదురెదురుగా కాల్చుకునేది అని, కానీ ప్రస్తుతం హిడ్మా ఎన్ కౌంటర్ చూస్తుంటే వారిని పట్టుకుని తెచ్చి కాల్చి చంపినట్లుగా ఉందనీ, దానికి కట్టుకథ అల్లి ఎన్ కౌంటర్ అనే అందమైన పేరు పెడుతున్నారని మండిపడ్డారు. శాంతి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశం ఉన్నప్పటికీ పంతం పట్టి మరీ కాల్చి చంపుతున్నారని, 2026 మార్చి నెలాఖరు నాటికి మావోయిజాన్ని లేకుండా చేస్తామని చెప్పిన మోడిషాలు వారి చెప్పిన మాటకు సార్థకత చేకూరేలా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్ కౌంటర్ తో పాటు ఇప్పటి వరకు చోటు చేసుకున్న పలు ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ జరిపించి న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా చేయాలని డిమాండ్ చేశారు. బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తూ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టించడం సరైంది కాదని, ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే మంచిదే కానీ, ఏకపక్షంగా వ్యవహరిస్తూ కనీస అవకాశం ఇవ్వకుండా చేయడం మంచిపద్దతి కాదన్నారు. దేశంలో బిజేపి అరాచక పాలన సాగిస్తోందనీ, గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మొట్టికాయ వేశారని, బిహార్ ఎన్నికల్లో ఓట్ల గల్లంతుకు పాల్పడటంతో పాటు అయినవారి ఓట్లను కలుపుకుని విజయ సాధించినట్లు చెప్పుకుంటున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారని, ఇది జంగిల్ రాజ్ పరిపాలనలా ఉందని యద్దేవా చేశారు. ఇప్పటికైనా బూటకపు ఎన్ కౌంటర్లు, మత గర్షణలకు, మతాలు, కులాల పేరుతో విభజనలకు స్వస్తి పలికి దేశంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు నలిగంటి శ్రీనివాస్, జి వీరస్వామి, చంద్ర నరేంద్ర, వంట్టికొండ మల్లికార్జునరావు, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, వంగా వెంకట్, రత్నకుమారి, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ప్రగతి మైదాన్‌లో సింగరేణి రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 18/అక్షరం న్యూస్ :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణ రామాటకీస్ ఏరియాలోని ప్రగతి మైదాన్ లో సింగరేణి తెలంగాణ రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో భూపాలపల్లి, బెల్లంపల్లి, రామగుండం, కొత్తగూడెం వివిధ ప్రాంతాల నుండి సింగరేణి క్రీడాకారులు పాల్గొన్నారు . ఈ క్రీడలకు ముఖ్యఅతిథిగా జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగందర్ రెడ్డి పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన టెన్నిస్ టోర్నమెంట్ కు విచ్చేసిన క్రీడలారులందరూ క్రీడా స్ఫూర్తి తో ఈ యొక్క టోర్నమెంట్ ను దిగ్విజయం చేయవలసిందిగా కోరారు .ఇంత చక్కటి మైదానం టెన్నిస్ ఆడేందుకు ఏర్పాట్లు చేసిన ప్రభుత్వానికి ధన్యవాదం తెలిపారు. జిల్లాలో టెన్నిస్ అట చాలా మంది పిల్లలు నేర్చుకుంటున్నారనీ, అతి త్వరలో రాష్ట్ర స్థాయి మరియు అల్ ఇండియా స్థాయి టోర్నమెంట్లు మనము ప్రాతినిధ్యం వహించబోతున్నామని హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెన్నిస్ ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, డాక్టర్ కనకరాజు, నానా ఫర్నవీసీ, చలం, సుందరరాజు, రాంబాబు, శేఖర్, బాబర్, సురేష్, కృష్ణారెడ్డి , మురళి, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

## సౌదీ అరేబియా రోడ్డు ప్రమాదం కలచి వేసింది

- 42 మంది సజీవ దహనం దురదృష్టకరం రాష్ట్ర మైనారిటీ నాయకులు : డా. నయీమ్ ఖురేషి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 18/అక్షరం న్యూస్: సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారు జామున జరిగిన బస్సు ఘోర రోడ్డు ప్రమాదం దురదృష్టకరమనీ, దాదాపు 42 మంది దహనమై మృతి చెందటం తనను కలచివేసిందని రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి ఆవేదన వ్యక్తం చేశారు. సౌదీ అరేబియాలో పవిత్ర మక్కా యాత్ర ముగించుకొని మదీనా బయలుదేరి చేరుకునే సమయంలో ఆయిల్ ట్యాంకర్ ను బస్సు ఢీ కొట్టి ఈ దుర్ఘటన జరిగిందని, ఇందులో తెలంగాణ వాసులు ముఖ్యంగా హైదరాబాద్ ఒకే కుటుంబానికి చెందిన 17 మంది సజీవ దహనం చాలా బాధాకరమని నయీమ్ ఖురేషి ఆవేదన వ్యక్తం చేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ సౌదీ మరియు తెలంగాణ ప్రభుత్వాలు చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## శత వసంతోత్సవాలను జయప్రదం చేద్దాం

- సిపిఐ వందేళ్ల సంబరాలకు మహిళా సమైక్య నాయకురాళ్ళ విరా
- ఉత్సావాల్లో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు కదలిరావాలి సిపిఐ జిల్లా కార్యదర్శి : ఎస్ కె సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 18/ అక్షరం న్యూస్: డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో సిపిఐ ముగింపు సందర్భంగా జరిగే శాతవశాంతల బహిరంగ సభ, ఉత్సావాల జయప్రదం కోసం అన్నివర్గాల నుంచి సంపూర్ణ సహకారం అందుతోంది. ఉత్సావాల జయప్రదానికి మేము సైతం అంటూ మహిళా సమైక్య నాయకురాళ్లు దేవర్ల రాజమ్మ, దేవర్ల ఓదెమ్మ సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకు విరాళం అందించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కార్మికులు, శ్రామికులు, కర్షకులు, పేదవర్గాల తరపున పోరాటం చేసేది ఎర్ర జెండానేని, వందేళ్లుగా ఎర్ర జెండాను మోస్తూ తమ సమస్యల పరిస్కారంకోసం అలుపెరగని పోరాటాలు చేస్తున్నారన్నారు. సిపిఐ వందేళ్ల ఉత్సావాల సందర్బంగా ఖమ్మంలో ఐదు లక్షల మందితో జరిగే బహిరంగ సభ, ఉత్సావాలను సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పోలోజు సత్యనారాయణ చారి, సిపిఐ సీనియర్ నాయకులు దున్నపోతుల రాజా రామ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కిరాణా షాపు ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే దాసరి



ఓదెల/పెద్దపల్లి నవంబర్ 18(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని మడక గ్రామానికి చెందిన మండల బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ సోదరి నూతనంగా పెట్టిన కిరాణా షాపును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

ఈ కార్యక్రమంలో లేదు బిగ్ బాస్ చర్లపల్లి సురేష్ గొర్ల కుమార్ పరుశరాములు నోముల సదారెడ్డి తోడి సంపత్ కోణారపు లింగయ్య మేకల వెంకటేష్ గుంపుల ఐలయ్య వంశీ మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## డ్రగ్స్ మత్తు పదార్థాలపై అవగాహన



ఓదెల/పెద్దపల్లి నవంబర్ 18(అక్షరం న్యూస్)

ఓదెల, ప్రభుత్వ జూనియర్ కళాశాల,లో మంగళవారం సామూహిక ఆంటీ-డ్రగ్స్ నిషేధంపై ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ చాకిలం అమరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాలలోని విద్యార్థుల కౌన్సిలర్ విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలను వివరించి, డ్రగ్‌లను పూర్తిగా దూరం చేసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి నిర్వహించిన ఈ ప్రతిజ్ఞలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అమరేందర్ మాట్లాడుతూ, యువత భవిష్యత్తును రక్షించడంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని సూచించారు.కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాదకద్రవ్య నిర్మూలనలో వైద్య ఆరోగ్య శాఖ క్రియాశీలక పాత్ర పోషిస్తుంది



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్ 18/ అక్షరం న్యూస్:

మాదకద్రవ్య నిర్మూలనలో వైద్య ఆరోగ్య క్రియాశీలక పాత్ర పోషిస్తుందనీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. “ నషా ముక్త్ భారత్ అభియాన్” కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో సిబ్బంది ప్రతిజ్ఞలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో తాము క్రియాశీలక భాగస్వాములు అవుతామని, డ్రగ్స్‌కు దూరంగా నిలిచి మత్తు పదార్థాల రహిత జీవనశైలిను అనుసరిస్తామని, జిల్లా ప్రజల్లో ఎవ్వరూ మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండేందుకు జాగృతి కల్పించడానికి కృషి చేస్తామని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, నిల్వ లేదా అక్రమ రవాణా వంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందజేస్తామని సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్, సుదర్శన్ సూపరింటెండెంట్, మోహన్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా ఎమ్మెల్యే విజయరమణ రావు



ఓదెల/పెద్దపల్లి నవంబర్ 18(అక్షరం న్యూస్)

ఓదెల మండలం రూపు నారాయణపేట గ్రామానికి చెందిన గుర్రం అక్షిత గత నెల 24వ తేదీన పాము కాటుకు గురై మరణించడంతో మృతురాలు కుటుంబానికి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అండగా నిలిచిన గ్రామస్థుల సహకారంతో కలిపి రూ.2,20,000/- రూపాయలు పోస్టు ఆఫీస్ లో నగదు జమచేసి మంగళవారం రోజున మృతురాలు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు నగదు జమకు సంబంధించిన పత్రాలను అందజేసి తన ప్రగాఢ సానుభూతి సంతాపన్ని తెలియజేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అదే విధంగా కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం ద్వారా ఆదుకుంటాం అని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాజీ సర్పంచ్ అంకం రమేష్.. శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి తో పాటు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609